teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151
# తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 337 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 21 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy, Medak, Karimnagar, Nizamabad, Adilabad.



## తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్

.. వివరాలు 2లో



## ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే రైస్ మిల్లర్లు సీజ్

మిల్లర్లను హెచ్చరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

.. వివరాలు 2లో




## ఏప్రిల్ చివరి వారంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు

వేగవంతమైన పేపర్ వాల్యుయేషన్ ప్రక్రియ త్వరగా విడుదల చేయుటకు బోర్డ్ ప్రయత్నాలు

.. వివరాలు 2లో



## పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సీపీఎం ప్రకటన

అన్ని స్థానాల్లో ఒంటరిగానే పోటీకి దిగుతాం
సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎన్ వీరయ్య

.. వివరాలు 2లో



# గెలుపు గుర్రాలపై కాంగ్రెస్ వేట

### అభ్యర్థుల ఎంపిక బాధ్యత రేవంతుదే
### ఖమ్మం టికెట్ కోసం ముగ్గురు మంత్రుల పోరు
### 14 ఎంపీ స్థానాలు గెలవాలనే సీఎం ప్రయత్నం



**పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల నుంచి తీవ్ర పోటీ ఉంది. కనీసం 14 సీట్లు గెలవాలని టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్ గెలుపు గుర్రాల వేటలో పడింది. అభ్యర్థుల ఎంపిక విషయంలో పూర్తి స్వేచ్ఛను రేవంత్‌కి అప్పచెప్తున్నట్లు కేసీ వేణుగోపాల్ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.**

తెలంగాణ బ్యూరో, మార్చి 20 (తీన్మార్ న్యూస్): దీంతో గెలిచేవారి లిస్ట్ రెడీ చేయాల్సిందిగా రేవంత్ రెడ్డి పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగొలుకు బాధ్యత అప్పచెప్పినట్టు సమాచారం. ఎంత కష్టమైన పని అయినా తన స్ట్రాటజీతో సక్సెస్ చేయడంలో దిట్ట అయిన రేవంత్ ఈ బాధ్యతను ఎలా డీల్ చేస్తారని కాంగ్రెస్ నేతలు చర్చిస్తున్నారు. పదిహేడు నియోజకవర్గాల

మిగతా 2 లో

## రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు

పంటలు ఎండుతున్నా పట్టించుకోవడంలేదు
వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదు
ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విమర్శలు గుప్పించిన కేటీఆర్



హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని ఎక్స్ వేదికగా విమర్శలు

మిగతా 2 లో



## నగరంలో ప్రారంభమైన 23 గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు

హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో 23 గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల రాకపోకలు అందుబాటులో ఉన్నట్టు గ్రేటర్ హైదరాబాద్

మిగతా 2 లో

## 4నెలల పాలనలో అప్పెంతో శ్వేతపత్రం విడుదల చేయాలి

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

రాష్ట్రంలో కనీసం మౌళిక సదుపాయాలపై ప్రభుత్వంలో ఊసే లేదు

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): బీఎస్పీ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పదే పదే అప్పులు అప్పులు అని ఆరోపణలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ 4 నెలల పాలనలో ఎన్ని అప్పులు




మిగతా 2 లో

## వైద్య విద్య డైరెక్టర్‌గా వాణి నియామకం సస్పెండ్

వాణి నియామకంపై ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ హైకోర్టులో సవాల్

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వైద్య విద్య ఇన్‌చార్జి డైరెక్టర్‌గా డాక్టర్ ఎన్ వాణిని ఇటీవల ప్రభుత్వం నియమించింది. ఆమె నియామకాన్ని రాష్ట్ర హైకోర్టు సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. డీఎంఈగా వాణిని నియమించడాన్ని ఉస్మానియా వైద్య కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ కుమార్ హైకోర్టులో సవాల్ చేశారు. జూనియర్‌ను ఇన్‌చార్జిగా

మిగతా 2 లో



## వాయిదా పడ్డ పాలీసెట్ ఎంట్రెన్స్ టెస్ట్

ప్రకటన ద్వారా వెల్లడించిన సాంకేతిక విద్యాశాఖ

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ను వాయిదా వేస్తున్నట్లు సాంకేతిక విద్యాశాఖ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం మే 17న పాలీసెట్ నిర్వహించాల్సి ఉన్నది. ఎంట్రెన్స్ టెస్ట్‌ను మే 24వ




మిగతా 2 లో

## వైద్యారోగ్య శాఖలో 5,348 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ జీవో జారీ

.. వివరాలు 2లో



# రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు

**మొదటి పేజీ తరువాయి**

గుప్పించారాయన. ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా.. వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా.. ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా.. ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా.. పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా.. హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా.. ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా.. అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

# నగరంలో ప్రారంభమైన 23 గ్రీన్ ఎలక్ట్రిక్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు

**మొదటి పేజీ తరువాయి**

జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సికింద్రాబాద్ – మణికొండ మార్గంలో 12 బస్సులు, పటాన్ చెరువు – సీబీఎస్ మార్గంలో 6 బస్సులు, పటాన్ చెరువు–కోఠి మార్గంలో 5 బస్సులు ప్రతీ పది, 15 నిమిషాలకు అందుబాటుల ఉంటాయని తెలిపారు. ఈ బస్సులన్నింటిలోనూ మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని వివరించారు.

# ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే రైస్ మిల్లర్లు సీజ్

తెలంగాణ బ్యూరో, మార్చి 20 (తీన్మార్ న్యూస్): ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకుంటే చర్యలు తప్పవని రైస్ మిల్లర్లను హెచ్చరించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. రైతులకు అన్యాయం చేస్తే మిల్లులను సీజ్ చేస్తామన్నారు. పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో కోమటిరెడ్డిని కలిశారు రైతులు. ధాన్యానికి గిట్టుబాటు రేటు రావడం లేదని తెలిపారు. దీంతో మిల్లర్లతో ఫోన్ లో మాట్లాడిన మంత్రి క్వింటాకు మూడు వేలు రేటు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందన్నారు.గత ప్రభుత్వం జగన్ దగ్గర మోకరిల్లి కృష్ణా, గోదావరి నీళ్లను ఆంధ్రాకు తరలించిందన్నారు కోమటిరెడ్డి. దక్షిణ తెలంగాణను కేసీఆర్ నాశనం చేశారని విమర్శించారు.

# ఏప్రిల్ చివరి వారంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు

తెలంగాణ బ్యూరో, మార్చి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. పేపర్ వాల్యూయేషన్ కూడా వేగంగా జరుగుతోంది. ఈసారి పరీక్షలకు దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఇందులో 4,78,527 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు కాగా 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల కారణంగా ఈసారి ఇంటర్ పరీక్షల మూల్యాంకాన్ని త్వరగా పూర్తి చేసి, ఫలితాలను కూడా త్వరగా విడుదల చేయాలని బోర్డ్ ప్రయత్నిస్తోంది. ఎంసెట్‌తో పాటు ఇతర పరీక్షల దృష్ట్యా వీలైనంత త్వరగా వాల్యూయేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని చూస్తోంది. వీలైతే ఏప్రిల్ మూడోవారం లేదా చివరి వారంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సీపీఎం ప్రకటన

తెలంగాణ బ్యూరో, మార్చి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు సీపీఎం ప్రకటించింది. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని స్థానాల్లో ఒంటరిగానే పోటీకి దిగుతామని చెప్పారు సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ వీరయ్య. అలాగే పొత్తులకు సంబంధించి ఇప్పటి వరకూ కాంగ్రెస్, సీపీఐతో ఎలాంటి చర్చలు జరగలేదని టీవీ9తో మాట్లాడారు వీరయ్య. పొత్తు ప్రతిపాదనలు కాంగ్రెస్ నుంచి వస్తే సీట్ల సర్దుబాటు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో టైం తక్కువగా ఉండడంతో ఇబ్బందిపడ్డాం. జరిగిన తప్పును దృష్టిలో పెట్టుకొని ముందుగానే అభ్యర్థులను ఫైనల్ చేసి ప్రచారానికి సిద్ధమవుతున్నామని చెప్పారు సీపీఎం నేత వీరయ్య. ఇప్పటికే భువనగిరి అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ తర్జనభర్జన పడుతుంటే.. అటు %జూవీ% మాత్రం భువనగిరి ఎంపీ అభ్యర్థిగా జహంగీర్ పేరు అనౌన్స్ చేసింది. తర్వలోనే మిగిలిన 16 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు సీపీఎం నేతలు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం చరిత్రగల సెగ్మెంట్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో కమ్యునిస్టుల అనేక పోరాటాలతో ప్రజలు ఫలితాలు పొందారన్నారు సీపీఎం నేతలు. ఇక కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై పాజిటివ్‌గా మాట్లాడారు సీపీఎం నేత వీరయ్య. ఆరుగ్యారంటీల పట్ల రాష్ట్ర ప్రజలు పాజిటివ్ గా ఉన్నారని.. ఇప్పటికే కొన్ని అమలు చేశారు మరికొన్ని అమలు చేస్తారని ఆశీస్తున్నామన్నారు వీరయ్య. అయితే ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్న ధరణి బాధితుల సమస్య, కోటిమంది కార్మికులకు సంబంధించిన వేతనాలు, సోషల్ వెల్ఫేర్ స్కాలర్ షిప్ వంటి సమస్యలు పరిష్కారం కాలేదని..వాటికి త్వరలోనే పరిష్కారంచూపాలని కోరుతున్నారు సీపీఎం నేతలు.

# 4నెలల పాలనలో అప్పేంతో శ్వేతపత్రం విడుదల చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ₹6.71 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేసిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. కానీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల్లోనే ₹16,400 కోట్ల అప్పు చేసినట్లుగా వార్తలొస్తున్నాయని చెప్పారు. అనధికారికంగా కార్పొరేషన్ల పేరు మీద చేసే అప్పులు దీనికి రెండింతలు ఉంటాయని మాజీ ఐపీఎస్ ఆర్ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఆ అప్పులను కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్లలో చూపించరని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ అప్పులు చేసి రాష్ట్రంలో కనీసం మౌలిక సదుపాయాలైనా కల్పించిందని, ప్రస్తుత ప్రభుత్వంలో వాటి ఊసే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు కేవలం 6 గ్యారంటీల గారడి మాత్రమే చేస్తున్నారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఈ నాలుగు నెలల్లో మీరు చేసిన అప్పుల మీద కూడా ఏదీ దాచకుండా శ్వేత పత్రం విడుదల చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# వైద్య విద్య డైరెక్టర్‌గా వాణి నియామకాన్ని సస్పెండ్ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు

**మొదటి పేజీ తరువాయి**

నియమించారని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. నరేందర్ వాదనలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం నియామకాన్ని సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. శాశ్వత ప్రాతిపదికన డీఎంఈ పోస్టు భర్తీ చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదిలా ఉండగా వైద్య విద్యాశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్‌గా వాణిని ప్రభుత్వం గత నెలలో నియమించింది. ఆమె సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను డీఎంఈగా సర్కారు బాధ్యతలు అప్పగించింది. ఇంతకు ముందు డీఎంఈగా డాక్టర్ త్రివేణి కొనసాగారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వాణి ఇన్‌చార్జి బాధ్యతల్లో కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది.

# గెలుపు గుర్రాలపై కాంగ్రెస్ వేట

**మొదటి పేజీ తరువాయి**

కోసం ఇప్పటికే సర్వేలు చేసిన సునీల్ కనుగోలు తన పూర్తి రిపోర్ట్ రేవంత్‌కి ఇచ్చారు. ఇక అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ బాధ్యత పూర్తిగా రేవంత్‌పైనే ఉంది.ఈ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్ ఒక హాట్ టాపిక్‌గా మారిందని చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా మెజార్టీ సీట్లు గెలిచిన దాంట్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముందు వరుసలో ఉంది. ఇక్కడ 10 నియోజకవర్గాలు ఉండగా కాంగ్రెస్ 9 నియోజకవర్గాల్లో పోటీ చేసి 8 స్థానాల్లో గెలుపొందింది. ఇక ఖమ్మం పార్లమెంట్ నుండి ఎవరు పోటీ చేసిన సులభంగా గెలుపొందే ఛాన్స్ ఉంది. అందుకే ఖమ్మం నుండి పోటీ చేయడానికి చాలా మంది రెడీ అయ్యారు. ఇదే అంశం రాష్ట్ర నాయకత్వానికి తలనొప్పిగా మారింది.

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పోటీ చేయడానికి హేమ హేమీలు ప్రయత్నం చేస్తున్నారు. ముగ్గురు మంత్రులు తమ కుటుంబ సభ్యుల కోసం ఖమ్మం టికెట్ ప్రయత్నిస్తున్నారు. ఇక పీసీసీ మాజీ చీఫ్ వీహెచ్‌లతో పాటు పారిశ్రామిక వేత్త వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్, హెల్త్ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస్ సైతం ఖమ్మం టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే సోనియా గాంధీ ఖమ్మం నుండి పోటీచేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలు మొదట భావించారు. సోనియా ఖమ్మం నుండి పోటీ చేయాలని ప్రదేశ్ ఎలక్షన్ కమిటీతో పాటు పొలిటికల్ ఎఫైర్స్ కమిటీలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. అయితే సోనియా గాంధీ రాయ్ బరేలీ నుండి రాజ్యసభ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఇక ఖమ్మం నుండి తనకి టికెట్ ఇవ్వాల్సిందేనని మరో కీలక నేత రేణుక చౌదరి పట్టు బట్టారు. కానీ రేణుక చౌదరికి తెలంగాణ నుండి రాజ్యసభ అవకాశం ఇవ్వడంతో ఆమె కూడా పోటీ నుండి తప్పుకున్నారు. ముగ్గురు మంత్రులు తమ వారి కోసం ఒకే నియోజకవర్గ టికెట్ అడుగుతుండడంతో ఖమ్మం టికెట్ హాట్ టాపిక్‌గా మారింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని ఖమ్మం నుండి పోటీ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఖమ్మం నుండి భారీ ర్యాలీగా వచ్చి గాంధీ భవన్‌లో అప్లికేషన్ సైతం పెట్టుకున్నారు. ఇక మరో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తన తమ్ముడు ప్రసాద్ రెడ్డి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం తన కుమారుడు ఉపేందర్ కోసం టికెట్ అడుగుతున్నట్లు సమాచారం. ఖమ్మం టికెట్ కోసం కాంగ్రెస్‌లోనే ఇంత మంది ఆశలు పెట్టుకోగా మరోవైపు సీపీఐ సైతం పొత్తులో భాగంగా ఖమ్మం పార్లమెంట్ స్థానం తమకి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఇండియా కూటమి నుండి అందరూ బయటికి వెళుతున్నా.. తాము మాత్రం కాంగ్రెస్ గెలుపు కోసం కలిసే ఉంటున్నామని, ఖమ్మంలో తమకు క్యాడర్ ఉందని అక్కడ టికెట్ ఇస్తే గెలిచి తీరుతామని కమ్యూనిస్టులు చెబుతున్నారు. మరో వైపు సీపీఐ జాతీయ హోదా కోల్పోయే ప్రమాదం పొంచి ఉన్న కారణంగా, జాతీయ పార్టీగా గుర్తింపు పొందేందుకు కావల్సినన్ని ఓట్లు ఖమ్మం నుండి తెచ్చుకోవాలని గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఖమ్మం పార్లమెంట్ సీటు సునాయాసంగా గెలవచ్చని.. ఖమ్మం స్థానం పొత్తులో భాగంగా కేటాయించాలని సీపీఐ బలంగా కోరుతోంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో అధిష్టానం రేవంత్ కి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. గెలుపు గుర్రాలను సెలెక్ట్ చేద్దామని రేవంత్ ప్లాన్ చేసే సమయంలో ఖమ్మం పార్లమెంట్ కు ఎంపిక కత్తి మీద సాములాగా మారింది. ఇప్పుడు ముగ్గురు మంత్రులలో ఎవరి వైపు సీఎం మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది. ఇన్ని ప్రయత్నాల్లో ఎవరు సక్సెస్ అయి టికెట్ దక్కించుకుంటారో చూడాలి.

# ఐస్ క్రీమ్‌లో మూత్ర విసర్జన, వీర్యం కలిపి అమ్మకం

**ఈ దారునానికి పాల్పడిన వ్యక్తికి దేహశుద్ధి చేసిన జనాలు**

**సోషల్ మీడియాలో ద్వారా వెలుగులోకి వచ్చిన నిర్వాకం**

**ఫిర్యాదులు రావడంతో దాడులు చేసిన పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు**



తెలంగాణ బ్యూరో, మార్చి 20 (తీన్మార్ న్యూస్): ఆహార పదార్థాలు విక్రయించే వారు ఎంతటి దారుణంగా వ్యవహరిస్తున్నారో చెప్పేందుకు ఈ వార్త ఒక నిదర్శనం. ఓ వ్యక్తి పెద్దలు, పిల్లలు ఇష్టంగా తినే ఐస్ క్రీమ్‌లో మూత్ర విసర్జన మరియు వీర్యాన్ని కలిపాడు. ఈ దారునానికి పాల్పడిన వ్యక్తికి ప్రజలు దేహశుద్ధి చేశారు. కాగా ఈ తతంగమంతా సోషల్ మీడియాలో వీడియో పోస్టు చేయడంతో అతడు చేసిన నిర్వాకం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాలు పరిశీలిస్తే వరంగల్–నెక్కొండ మార్గంలో ఓ వ్యక్తి కుల్ఫీ ఐస్ క్రీమ్ విక్రయిస్తున్నాడు. అయితే రోడ్డుపై ఎవరూ లేరని భావించి ఏం చూశాడో తెలియదు కానీ వెంటనే ప్యాంట్‌లోకి చేయి పెట్టాడు. రోడ్డు మీద ఉన్నాననే సోయి కూడా మరచి 'ఆ పని' కానిచ్చాడు. చివరగా వీర్యాన్ని ఐస్‌క్రీమ్‌లో కలిపివేశాడు. ఈ దారుణాన్ని రోడ్డుపై ఉన్న ఓ వ్యక్తి రహస్యంగా సెల్‌ఫోన్‌లో చిత్రీకరించాడు. బండి చాటుకు అతడు చేసిన ఈ నిర్వాకం వెలుగులోకి వచ్చింది. ఆ వీడియో ఇప్పుడు నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. వీడియో తీసిన అనంతరం స్థానికులు అతడిని దేహశుద్ధి చేశారని సమాచారం.వరంగల్ జిల్లాలో ఐస్‌క్రీమ్ విక్రయాలపై ఇప్పటికే చాలా ఫిర్యాదులు వచ్చాయి. విక్రయించేవారు అపరిశుభ్రంగా తయారుచేస్తున్నారని ఐస్‌క్రీమ్ దారుణంగా చేస్తున్నారని గుర్తించారు. వీటిపై ఫిర్యాదులు రావడంతో పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. ముఖ్యంగా నెక్కొండలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిసింది. అయితే వీడియోలో కనిపించిన వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సమాచారం. వీర్యం కలిపిన ఐస్‌క్రీమ్‌ను పారబోశారు. నిందితుడు రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి అని తెలిసింది. ఈ పరిణామంతో వరంగల్ పోలీసులు అప్రమత్తమయ్యారు. వేసవి నేపథ్యంలో ఐస్‌క్రీమ్, పాల పదార్థాలు, జ్యూస్‌లు, కూల్‌డ్రింక్స్ దుకాణాలపై ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని పోలీసులు తెలిపారు.

# వైద్యారోగ్య శాఖలో 5,348 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ జీవో జారీ

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని 5,348 పోస్టుల భర్తీకి సర్కార్ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఈ నెల 16న ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి జీవో విడుదల చేశారు. ప్రజారోగ్యం, ఆయుష్, డీసీఏ, ఐపీఎం, డీఎంఈ, వైద్య విధాన పరిషత్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతులు జారీ చేశారు. ఈ నియామకాలను వైద్యారోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా నేరుగా చేపట్టనున్నారు. ఇందుకోసం స్థానికత ఆధారంగా ఉన్న ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, అర్హతకు సంబంధించిన వివరాలను ఆయా విభాగాల అధిపతుల నుంచి తీసుకోవాలని చెప్పారు. ఆయా వివరాల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చి నేరుగా ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు.

# వాయిదా పడ్డ మే 17న నిర్వహించాల్సిన పాలీసెట్ ఎంట్రెన్స్ టెస్ట్

TS POLYCET

**మొదటి పేజీ తరువాయి**

తేదీకి వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, శిక్షణ మండలి కార్యదర్శి ఏ పుల్లయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏడు దశల్లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తెలంగాణలో నాలుగో విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది.

# వైద్యారోగ్య శాఖలో 5,348 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ జీవో జారీ

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని 5,348 పోస్టుల భర్తీకి సర్కార్ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు ఈ నెల 16న ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి జీవో విడుదల చేశారు. ప్రజారోగ్యం, ఆయుష్, డీసీఏ, ఐపీఎం, డీఎంఈ, వైద్య విధాన పరిషత్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతులు జారీ చేశారు. ఈ నియామకాలను వైద్యారోగ్య సర్వీసుల నియామక బోర్డు ద్వారా నేరుగా చేపట్టనున్నారు. ఇందుకోసం స్థానికత ఆధారంగా ఉన్న ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, అర్హతకు సంబంధించిన వివరాలను ఆయా విభాగాల అధిపతుల నుంచి తీసుకోవాలని చెప్పారు. ఆయా వివరాల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చి నేరుగా ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు.

# తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ రాధాకృష్ణన్

హైదరాబాద్, మార్చి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇన్‌ఛార్జి గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం రాజ్‌భవన్‌లో హైకోర్టు చీఫ్ జస్టిస్ లోక్ ఆరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాష్ట్ర సీఎస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం ఇంఛార్జి గవర్నర్ రాధాకృష్ణన్తో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పరిస్థితులు, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాల పై రాధాకృష్ణన్‌కు సీఎం రేవంత్ వివరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జారండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్, తెలంగాణకు ఇన్‌ఛార్జి గవర్నర్‌గా, అలాగే పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగనున్నారు. తమిళనాడు బీజేపీలో రాధాకృష్ణన్ సీనియర్ నేత. గతంలో బీజేపీకి ఆ రాష్ట్ర చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా, పలు కీలక పదవులను నిర్వహించారాయన. రెండుసార్లు లోక్‌సభకు కొయంబత్తూరు నుంచి ప్రాతినిధ్యం వహించారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఎన్నికల కమిషన్‌పై మోడీ నీడ!

ఎన్నికల తేది, తదితర కార్యక్రమం వెలవడునున్న తరుణంలో ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీకాలం పూర్తి అయినందున పోస్ట్ వేకెంటుగా ఉంది. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆయన ఒక్కరే రాబోయే లోకసభ ఎన్నికలను నిర్వహిస్తారా అన్న మీమాంస తలెత్తిన సమయంలో ప్రధానమంత్రి గురువారం మధ్యాహ్నం ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. సుఖ్బీర్ సింగ్ సంధు (ఉత్తరాఖండ్), గ్యానేశ్వర్ కుమార్ (కేరళ)ఎన్నికల కమిషనర్ గా వ్యవహరిస్తారు. కేవలం ప్రధానమంత్రి మోడీ మాట మాత్రమే చెల్లుబాటు అయ్యే రీతిలో ఈ నియామకాలు జరిగిపోయాయి. ఇంతకుముందు ఎన్నికల కమిషనర్ ను నియమించే కమిటీలో ప్రధానమంత్రి తోపాటు లోక సభ ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ కమిటీలో స్థానం ఉండటం మోడీకి ఇష్టం లేదు. అందుకే, గత మార్చిలో సుప్రీంకోర్టు నిర్దేశించిన సుప్రీంకోర్టు మాట చెల్లకుండా చేయడానికి మోడీ ప్రభుత్వం హడావుడిగా ఎన్నికల కమిషనర్ల నియామక విధివిధానాల చట్టాన్ని మార్చివేసింది. అంతేకాకుండా ఆ కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి స్థానం లేకుండా చేసారు. కొత్త కమిటీలో ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యుడు ఒకరు ప్రతిపక్ష నాయకుడు మాత్రమే సభ్యులుగా ఉంటారు.అయితే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా స్థానం లేకుండా చట్టం తీసుకురావడాన్ని సవాల్ చేస్తూ ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ కూడా సుప్రీంకోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై రేపు విచారణ జరగవలసిన సమయంలో అర్జెంట్‌గా మోడీ ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియమాకాన్ని హడాహుడిగా పూర్తి చేశారు. ఈ కమిటీలో సభ్యుడైన లోక్ సభ కాంగ్రెస్ పక్ష నాయకుడు అధీర్ రంజన్ కొత్త చట్టం తీసుకురావడాన్ని వ్యతిరేకించారు. అంతే కాక గురువారం జరిగిన నియామక పద్ధతి మీదకూడా అభ్యంతరాలు లేవవనెత్తుతూ ఒక అసమ్మతి పత్రాన్ని సమర్పించాడు. అయితే ఈ అసమ్మతి పత్రాన్ని ఖాతరు చేసేవారెవరు? అసమతి తెలియజేశాను అన్న ఆత్మ సంతృప్తి మాత్రమే ఆ ప్రతిపక్ష నాయకుడికి దిక్కింది. ఈ ముగ్గురు సభ్యులలో ఇద్దరు ప్రభుత్వానికి చెందిన వారే కనుక ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ఇక అసమ్మతికి, భిన్న అభిప్రాయానికి తావుండే అవకాశం లేదు. కనుక మోడీ మాటే అంతటా, అన్నివేళలా చెల్లబాటు అవుతుంది. ఈ ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ గురువారం సమావేశం అయింది. దీనికి అనుసరించిన తీరు అందులో ప్రస్తావనకు వచ్చిన పేర్లు కూడా అంతా ఒక పథకం ప్రకారమే గుట్టుగా జరిగి పోయినట్లు స్పష్టంగా కనపడుతుంది. అధీర్ రంజన్ చౌదరి బుధవారం అర్ధరాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. ఆయనకు గురువారం మధ్యాహ్నం సమావేశం ఉంటుందని సమాచారం అందించారు. ఆయనకు 212 మంది పేర్లతో కూడిన ఒక జాబితాను పంపించారు. అంత తక్కువ సమయంలో పొడవైన జాబితా పరిశీలించి ఒక అభిప్రాయం చెప్పడం కష్టం. లేదా అభ్యంతరాలు చెప్పే అవకాశం అంటూ ఉండదు కనుక,ఈ జాబితాను షార్ట్ లిస్ట్ చేసిన జాబితా పంపాలని కోరితే, సరిగ్గా సమావేశం జరగటానికి కొద్దిగా ముందు ఆరుగురి పేర్లతో ఒక లిస్ట్ పంపించారు. ఈ కమిటీలో సభ్యుడైన ప్రతిపక్ష నాయకుడి మాటకు ఎట్టి పరిస్థితుల్లోనూ విలువ ఇవ్వకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలా లాంచన చర్యతో ఉదాసీనంగా వ్యవహరించింది. ప్రభుత్వం అనుకున్నట్టే నియామకాలు కూడా జరిగిపోయాయి. ఎన్నికల సంఘంలో సభ్యులుగా ఎవరైతే నేమి అన్న అహంకార ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అలాగే తన మాటకు తిరుగుండదని కాబోలు సిబిఐ విజిలెన్స్ కమిషన్ కన్నా ఎక్కువ స్వతంత్ర ప్రతిపత్తితో మెలగవలసిన వ్యవస్థ ఎన్నికల కమిషన్ ది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏలాగు మోడీ గుప్పెట్లోనే ఉన్నాయి అనే విషయం ప్రతి రోజూ సర్వత్రా వినపడే విషయమే. భారత రాజ్యాంగం ఎన్నికల కమిషన్‌కు ఒక విశేషమైన ప్రత్యేక ప్రతిపత్తి స్థానాన్ని కల్పించింది. ఆ కమిషన్ వ్యవహారంలో ప్రభుత్వం చేసుకోవడానికి వీలుండదు. ఇలాంటి వెసులుబాటు ఉంటేనే కానీ, మన ప్రజాస్వామ్యానికి గుండెకాయవంటి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగదు. కానీ ఎన్నికల ప్రక్రియ క్రమం అంతా తన ఇష్టాను సారవే జరగాలన్నది మోడీజీ పంతమైనప్పుడు రాజ్యాంగాన్ని మాత్రం ఆయన ఏలా ఖాతర్ చేస్తారు ? ఏ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో, అంతా మోడీ ఇష్ట ప్రకారమే జరగడం మొదలయి చాలా కాలమే అయింది.

గత బెంగాల్ శాసనసభ ఎన్నికలు నిర్వహించిన తీరు దీనికి ప్రబలమైన ఉదాహరణగా చెప్పుకోవాలి. మోడీజీకి కావలసింది రాజ్యాంగ పరిరక్షణా వ్యవస్థలు కావు. తన మాట తూచా తప్పకుండా పాటించే విధేయ సంస్థలే కావాలి. 2019 ఎన్నికల్లో మోడీ, అమిత్ షా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించాలన్న ఫిర్యాదులు వస్తే అప్పటి ఎన్నికల కమిషన్ అధిపతి 'అశోక్ లవాస' ఏదో చర్య తీసుకోవాలన్న ఆలోచన చేస్తే ఆయన కుటుంబంపై సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించారు. ఆయన ఒత్తిడులను తట్టుకో లేక విధిలేని పరిస్థితుల్లో ఆయన తన పదవికి రాజీనామా చేసి పోయేదాకా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడులు తెచ్చింది. లవాసాను అక్షరాల ఎన్నికల కమిషనర్ పదవినుంచి తరిమేశారు. ఈ నేపథ్యంలో కొత్త కమిషనర్లు కచ్చితంగా మోడీ మనస్సు ఎరిగి నడుచుకొనే వారే అయి ఉంటారేమో చూడాలి.

## వాల్మీకి బోయలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి
- రాష్ట్ర నామినేట్ చైర్మన్ లను బోయలకు కూడా ఇవ్వాలి
- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు ఉమ్మల రాములు



పెబ్బేరు, మార్చి 20(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేసిన కొత్త కార్పొరేషన్ లో వాల్మీకి బోయ కార్పొరేషన్ కూడా చేర్చాలని తూడి మేఘ రెడ్డి నీ తన నివాసంలో బుధవారం బోయ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఉమ్మల రాములు వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, కమిటీ బోయ మురళి, సింగోటం నాయుడు తదితరులు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్ లో వాల్మీకి కార్పొరేషన్ లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం కెసిఆర్ మాకు ఎస్టీ హెూదా కచ్చితంగా కల్పిస్తామని మమ్ములను నట్టేట ముంచినారు అంతేకాక తీవ్ర ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంటనే స్పందించి మీ సమస్యను వాల్మీకి కార్పొరేషన్ గురించి వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ ఏదైతే ఉందో ఆల్రెడీ మేనిఫెస్టోలో కూడా పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి అన్న కు మీ సమస్య ఉంది నేను కూడా ఆయన దృష్టికి తీసుకెళ్తాను అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంలో వాల్మీకి బోయ ఐక్యకరచరణ సభ్యులు, రఘుపతి నాయుడు, బుడ్డన్న అంజి, రవి నాయుడు, బాలస్వామి నాయుడు, ఎద్దుల రవి నాయుడు, బాలస్వామి, గుజ్జుల రమేష్, మండ్ల గోపాల్, సురేష్ సంజన నాయుడు, వెంకటేష్, వినయ్, శివశంకర్, రాములు, లక్ష్మయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరిన జడ్పీ చైర్పర్సన్ స్వర్ణమ్మ

- కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న, బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి
- రేవంత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూస్): అభివృద్ధి సంక్షేమం పథకలు ప్రజలకు చేరాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మహబూబ్ నగర్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి చేరారు.

ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని,పని చేసే ప్రభుత్వానికి మద్దతు తెలపాలని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే దేశంలో మళ్లీ కాంగ్రెస్ రావాలన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన చల్లా నరసింహ్మా రెడ్డి

- శుభాకాంక్షలు తెలిపిన యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం, మార్చి 20(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ్మా రెడ్డి తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులు అయిన సందర్భంగా బుధవారం రోజు జిల్లా పార్టీ కార్యాలయం లో జిల్లా ఉపాధ్యక్షుడు గులాం అక్బర్,జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆధ్వర్యం లో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహ్మా రెడ్డిని కలిసి పూల బొకే ఇచ్చి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రథసారథి గా తనకు అరుదైన గౌరవం దక్కడం పట్ల నాయకులూ అధ్యక్షునితో సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తనకు వచ్చిన పదవితో జిల్లాకు మంచిగా సేవలనందించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరుకున్నారు. ఇందుకుగాను చల్లా నరసింహ్మా రెడ్డి తనకు అభినందనలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలుపుతూ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పదువులు వస్తాయని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. రేపు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికలలో అందరూ కష్టపడి పనిచేసి పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించేవిధంగా కృషిచేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటిసి లు గులాం సంధాని, గడల మాధవి మల్లేష్, మండల బిసి సెల్ ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేశ, మండల ఉపాధ్యక్షుడు దేంది రాంనాథ్ రెడ్డి, తధితరులు పాల్గొన్నారు.

## అమలులో ఎన్నికల కోడ్ పోలీసుల తనిఖీలు ముమ్మరం



ఇబ్రహీంపట్నం, మార్చి 20(తీన్మార్ న్యూస్): మూడు నెలల కిందటే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన పోలీసులు,పార్లమెంట్ ఎన్నికలను కూడా అదే విధంగా నిర్వహించేందుకు తగిన బందోస్తును ఏర్పాటు చేస్తున్నామని, ఎన్నికల వేల ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు డబ్బు, మద్యం ఇతర సామగ్రి పంచే అవకాశం ఉంటుందనీ, అదే విధంగా అక్రమ రవాణా కూడా ఉంటుందనీ, వీటిని అడ్డుకోవడమే లక్ష్యంగా తనిఖీలు కొనసాగుతున్నాయని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంచాల మండలం ఆగపల్లి, యాచారం మండల పరిధిలోని మాల్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను బుధవారం రోజు ఇబ్రహీంపట్నం ఆర్ డి ఓ అనంత రెడ్డి, ఏసిపి కెపివి రాజు సందర్శించి, వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళు న్న వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. మండల పరిధిలో ప్రవేశించే మార్గాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి కేంద్రా బలగాలతో పాటు స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా నగదు, నగలు తరలిస్తే సిజ్ చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దని, పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ కుమార్, ఎస్ఐ గోపాల్ నాయక్, పోలీస్ సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.




## ఈటెల రాజేందర్ జన్మదిన శుభాకాంక్షలు



కీసర, మార్చ్ 20(తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆయనకు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ మహేష్ యాదవ్, రవి శ్రీనివాస్ రెడ్డి బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు గానే దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలి

- ఎస్ఐ



ఆత్మకూర్, మార్చి 20(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారసభలు, సమావేశాలు ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని ఎస్ఐ నరేందర్ బుధవారం రోజు విలేకరుల సమావేశంలో తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం, లోక్సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అమరచింతలో తిమోతి ఐదవ వర్ధంతి వేడుకలు



ఆత్మకూర్, మార్చి 20(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, అమరచింత మండల కేంద్రంలోని దుంపాయికుంట ప్లాట్ లలో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం రోజు బిఎల్ఎఫ్ మండల అధ్యక్షులుగా వామపక్ష వాదిగా ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసిన కమ్యూనిస్టు భావం కలిగిన రిటైర్డ్ ప్రజా సేవలో తన జీవితాన్ని కొనసాగించిన విప్లవకారుడు తిమోతి ఐదవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తిమోతి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అజయ్, బుచ్చన్న, రాఘవేంద్ర, మహిళ లీడర్లు వసంత, మాణిక్యమ్మ, సులోచన, మంజుల, స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో ఎం . వి.రామన్ పాఠశాల లో 35 వ వార్షికోత్సవం



### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం ఆత్మకూర్ మండలంలో ఎంవి.రామన్ స్కూల్లో ఏర్పాటు చేసిన సబ్జెక్టు ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు సబ్జెక్టు పరంగా మన సంప్రదాయాల పరంగా ఏర్పాటు చేసిన వాటిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంవి.రామన్ స్కూల్ అధినేత శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపాల్ ఆన్సీ, మరియు మున్సిపల్, మండల ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు రవి కుమార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో ఎంవి.రామన్ స్కూల్





ఆత్మకూర్, మార్చి 20(తీన్మార్ న్యూస్): ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణంలోని ఎం.వీ రామన్ హైస్కూల్(సీబీఎస్ సీ ) స్థానం సంపాదించింది.పాఠశాలలో 3 రోజుల పాటు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పర్ మెంట్ లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరచి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించినట్లు ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా ప్రతినిధి నరేందర్ గౌడ్ తెలిపారు. ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ బృందం బుధవారం నాడు పాఠశాలను సందర్శించి, విద్యార్థులు ప్రదర్శించిన 615 వినూత్నమైన ప్రాజెక్టులను పరిశీలించారు. 15 వందల మంది విద్యార్థులు 615 సైన్స్ ఎక్స్ పర్ మెంట్ లు ప్రదర్శించి, ఇంటర్ నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంవీ రామన్ స్కూల్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆన్సీ శ్రీధర్ గౌడ్ లకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్, మెడల్స్ ను ప్రతినిధి అందజేశారు. తమ పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంతో కష్టపడి ప్రదర్శించిన విభిన్న రకాల ప్రాజెక్టులకు వండర్ బుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు దక్కడం గర్వంగా ఉందని స్కూల్ చైర్మన్ ఎం.శ్రీధర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# బి.ఎం.ఆర్.ఎస్ స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫేర్ కార్యక్రమం







భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూస్): చెంగిచర్ల లోని బి.ఎం.ఆర్.ఎస్ స్కూల్ లో సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నెమ్మని సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన అయోధ్య శ్రీరామ మందిరం, సమ్మక్క, సారక్క ల గద్దెలు, ఇతర ప్రాజెక్ట్ మొదలగు ఎక్సిబిశన్స్ ప్రదర్శనను తిలకించిరు. విద్యార్థులు సీత రాముల వేషధారణ ధరించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం మాట్లాడుతూ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో బి ఎం ఆర్ ఎస్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారనీ, సైన్స్ ఫేర్ లో విద్యార్థులు తమలోని నైపుణ్యం, ప్రతిభను వెలికి తీయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఆర్ ఎస్ స్కూల్ చైర్మన్ బొప్పిడి మల్లారెడ్డి, డైరెక్టర్ బొప్పిడి జయంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దత్తాయపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా ధ్యాన బోయిన వెంకటేష్ ముదిరాజ్



తుర్కపల్లి, మార్చి 20(తీన్మార్ న్యూస్): మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా ఎన్నికైన ధ్యాన బోయిన వెంకటేష్ ముదిరాజ్ ను నాయకులు, గ్రామ స్తులతో కలిసి శాలువాతో సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యుడు గిద్దె కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేశం, పాల సంఘం చైర్మెన్ కిషన్ యాదవ్ నాయకులు, గ్రామస్థులు, గొప్ప సిద్ధా రెడ్డి, బాలయ్య, మల్లేశం, స్వామి గౌడ్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, వీరా స్వామి, వెంకటయ్య, మాతయ్యబాల్ శెట్టి, ఆంజనేయులు, నర్సింలు, రమేష్, బాలమల్లు, హరీష్, సత్తయ్య, ఎమిలేష్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపి టిక్కెట్ స్థానిక మాదిగలకే కేటాయించాలి

**– మాదిగ హక్కుల దండోరా ఐనవోలు మండల అధ్యక్షులు రమేష్ జాన్సన్ మాదిగ**



హన్మకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రం లో మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్య కర్తల సమావేశం లో రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపి టిక్కెట్ మాదిగల కే కేటాయించాలనీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిగ ల కు ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండ మోసం చేసిందనీ, కావున ప్రస్తుతం రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రాష్ట్ర ప్రభుత్వం లో మాదిగ ల కు సముచిత స్థానం కల్పించాలనీ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ స్థానిక మాదిగల కు కేటాయిస్తే బారి మెజారిటీతో గెలిపిస్తామని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం లో మాదిగల కు స్థానం కల్పించాలని, రాష్ట్రం లో ఉన్న వివిధ కార్పొరేషన్ చైర్మన్ ల ఎంపికలో మాదిగ లకు ప్రాధాన్యత ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేసారు.

# వివాహ వేడుకలకు హాజరై, నూతన వధూవరులకు ఆశీర్వదించిన

## - ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన కనూరు ఆంజనేయులు ప్రధమ కుమార్తె వివాహ వేడుకల్లో ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బద్దుల నరసింహ, కూనూరు రాజు, కూనూరు బక్కులు, బద్దుల రాజు, బత్తుల సుదర్శన్, బిఎన్ యాదవ్, ఎస్కే మోయిన్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు అందివ్వాలి

**– సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**



రామన్నపేట, మార్చి 20(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. మెడికల్ ఎంప్లయిస్ యూనియన్ (సిఐటియు) ఆద్వర్యంలో సూపరిండేంట్ డా.వీరన్నకు వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జి.వో ప్రకారం రూ.15600/- రూపాయలు అందివ్వాల్సి ఉండగా ఏజన్సీ నిర్వాహకులు కేవలం రూ.11500/- రూపాయలు మాత్రమే అందివ్వడం జరుగుతుందనీ, మిగతా వేతనం అందించడంలేదని అన్నారు. ఖిళీగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులను భర్తిచేయాలని. యూనిఫాం, షూ అందివ్వాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, పారిశుద్య కార్మికులు భింపాక నాగేశ్వర్, నారపాక రాజ్ కుమార్, గాదె యాదమ్మ, శేఖర్, యాదమ్మ, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకై కడదాక పోరాడిన తిరందాసు గోపి

**– సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**



రామన్నపేట, మార్చి 20(తీన్మార్ న్యూస్): కార్మికుల హక్కుల కోసం కడవరకూ పాటుపడిన నాయకుడు తిరందాసు గోపి అని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. సిఐటియు ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ జిల్లా కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతి సందర్భంగా పులమాల వేసి జోహార్లు అర్పించి మాట్లాడుతూ తిరందాసు గోపి చిన్నతనం నుండే విద్యార్థి ఉద్యమంలో భాగస్వామ్యమయి రామన్నపేట డివిజన్ లో అనేక పోరాటాలకు సారద్యం వహించారన్నారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై అనేక సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. గ్రామసేవకులు, హమాలీ, భవన నిర్మాణం, అంగన్ వాడీ వంటి రంగాల సమస్యలపై దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహించారన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలని, రైతు,కూలీల సమస్యలపై ప్రజలను కూడగట్టి పాలకులపై ప్రశ్నలవర్షం కురిపించాడన్నారు. కార్మికులపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే గోపికి మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి నాగటి ఉపేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, బందెల భిక్షం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, భూదిద భిక్షం, భీంపాక ప్రశాంత్, గట్టు నర్సింహ్మా, తుర్కపల్లి నరేష్, గంటెపాక శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ గురుకుల కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు



ఖమ్మం జిల్లా ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూస్): నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల,వారి ఆదేశాల మేరకు మరియు

అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్ అధికారి కమరతపు భానుచందర్ సూచనల మేరకు ప్రజ్వల యువజన సంఘం వారు బుదవారం నాడు మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం లో ఓటు పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రఘునాథపాలెం తహశీల్దార్ నూతన్ విల్సన్ హాజరైనారు. గతంలో ఓటుని నమోదు చేసుకోవాలంటే ఆఫీస్లు చుట్టూ చెరగాల్సిన అవసరం ఉండేదని నేటి పరిజ్ఞానంతో ఫోన్లో యాప్ ద్వారా ఐదు నిమిషాల్లో మనం ఉన్న చోట నుండి ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చని అలాగే జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో 18 సంవత్సరాల నిన్నటివారు ఓటరుగా నమోదు చేసుకొని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు విజిల్ యాప్ ద్వారా మన చుట్టుపక్కల జరుగుతున్నటువంటి ఎలక్షన్ సంబంధించి ఎటువంటి ఫొటోస్ తీసి అప్లోడ్ చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని యువత విధంగా ముందుకెళ్లాలని ఎన్నికల్లో 18 సంవత్సరాలు అయినటువంటి అందరూ ఓటు నమోదు చేసుకున్న విధంగా అవగాహన కల్పించాలని మీ ద్వారా మీ ఇంటి చుట్టుపక్కల్లో గాని, మీ గ్రామాల్లో గాని నమో చేసుకునే విధంగా ఆ నమోదు చేసుకున్న ఓటును సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఉదాహరణకి ఏ మరియు బి నాయకులు ఉంటారు అక్కడ 10 ఓటర్స్ ఉంటారు ఏ కి 3 ముగ్గురు వ్యక్తులు ఓట్లు వేయాలి అని అనుకుంటారు కాని వారు ఓటు పోలింగ్ రోజు ఓటుకి వెళ్ళలేదు 7 ఓటర్స్ మాత్రమే పోలింగ్ జరిగింది బి కి 4 ఓట్లు పోలయ్యాయి కాబట్టి ఏమి గెలిపించుకోవాలనుకున్న గెలిపించుకోలేకపోయారు. ఓటి ఉండి కూడా ఓటు వేయలేని పరిస్థితిలో ఇలాంటి నష్టాలు జరుగుతాయి అని తెలియజేశారు

ఈ కార్యక్రమానికి రఘునాథపాలెం తహశీల్దార్ నూతన్ విల్సన్, ఆర్ఐ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకటేశ్వరరావు, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, సభ్యులు తేజవత్ సాయికృష్ణ, పిడి లు ఎం.సునీత, కృష్ణ, యువతులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

## జనగాం పాండు జన్మదిన వేడుకలు



భువనగిరి టౌన్, మార్చి 20(తీన్మార్ న్యూస్): పట్టణంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ భువననగిరి మండల అధ్యక్షులు జనగాం పాండు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సత్కరించి, పూలదండ వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, సురపల్లి రమేష్, అబ్బగారి వెంకట్ గౌడ్, కుతాటి సురేష్, సందెల సుధాకర్, జడల యశిల్ గౌడ్, పుట్ట వీరేష్ యాదవ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సిలువేరు మధు, బాద్కా అశోక్, పల్లెపాటి కొండల్, జనగాం మహేష్, ముల్లె నాగేందర్ బాబు, పాశం శరత్, నీళ్ల భరత్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్యం భేష్



ముంబై: భారత్ విదేశీ చెల్లింపుల సమతౌల్య పరిస్థితులు పటిష్టంగా ఉన్నాయని వాల్ స్ట్రీట్ బ్రోకరేజ్ సంస్థ- గోల్డ్‌మన్ శాక్స్ పేర్కొంది. మార్చితో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2023-24) భారత్ కరెంట్ అకౌంట్ లోటు (క్యాడ్) ఒక శాతానికి (స్థూల దేశీయోత్పత్తి- జీడీపీ విలువల నిష్పత్తిలో) పరిమితం అయ్యే అవకాశాలు, దేశంలోకి భారీగా విదేశీ పెట్టుబడుల ప్రవాహం, తగిన విదేశీ మారకద్రవ్య నిల్వలు, తక్కువ స్థాయి రుణ భారం తమ అంచనాలకు కారణంగా పేర్కొంది. ఆయా అంశాల నేపథ్యంలో చెల్లింపుల సమతౌల్య మిగులు 39 బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనావేస్తున్నట్లు తెలిపింది. ఈ సంవత్సరం ఐదుసార్లు అమెరికా ఫెడ్ ఫండ్ రేటును తగ్గించే అవకాశం ఉందని అంచనా. ఇది డాలర్ బలహీనతకు దారితీస్తుంది. దేశ విదేశీ సమతౌల్య పరిస్థితులకు ఇది మంచి పరిణామం (గోల్డిలాక్స్). పలు సానుకూల అంశాల నేపథ్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరం భారత్ క్యాడ్ అంచనాను (ఒక దేశంలోకి నిర్దిష్ట కాలంలో వచ్చే విదేశీ మారకద్రవ్యం- దేశం నుంచి వెళ్లే విదేశీ మారకద్రవ్యం విలువల మధ్య నికర వ్యత్యాసం) క్రితం 1.3 శాతం నుంచి 1 శాతానికి తగ్గిస్తున్నాం. 2024-24 అంచనాలను 1.9 శాతం నుంచి 1.3 శాతానికి తగ్గిస్తున్నాం. 2024లో క్రూడ్ బ్యారల్ ఆయిల్ 90 డాలర్ల పైన ఉంటుందన్న తొలి అంచనాలను 81 డాలర్లకు తగ్గిస్తున్నాం. 2023 జనవరి-నవంబర్ కాలంలో చమురు దిగుమతుల విలువ 164 బిలియనడాలర్లు. 2022 ఇదే కాలంలో ఈ విలువ 189 బిలియన్ డాలరు. తాజా సమీక్షా కాలంలో క్రూడ్ ధరలు 18 శాతం తక్కువగా ఉండడం కారణం.

# చెరువులో పడి గొర్రెల కాపరి మృతి



టేక్మాల్, మార్చి 20(తీన్మార్ న్యూస్): ఓ గొర్రెల కాపరి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం మండలంలోని బొడ్మాట్ పల్లి లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామాయంపేట మండలం తునిగండ్ల గ్రామానికి చెందిన జంగంపల్లి రాములు (55) గొర్లను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. మండలంలోని ఆయాగ్రామాల్లో తిరుగుతూ గొర్లను మేపుతున్నాడు. బొడ్మాట్ పల్లి చెరువులో గొర్లకు నీళ్లు తప్పేందుకు పోయాడు. ప్రమాదావశాత్తు కాలు జారి చెరువులో పడ్డాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందిచడంతో సంఘటన స్థలానికి చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహని వెలికితీసి పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎసై మురళి కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# యువత స్వశక్తితో ముందుకు సాగాలి



**– సీనియర్ జర్నలిస్ట్ సాగర్**

ఆలేరు, మార్చి 20(తీన్మార్ న్యూస్): యువత స్వశక్తితో ముందుకు సాగాలని సీనియర్ జర్నలిస్ట్ దూడల సాగర్ అన్నారు. బుధవారం బహుపేట స్టేజి సమీపంలో పంజాల విజయ్ నూతనంగా టీ పాయింట్ ప్రారంభించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో పోటీ తత్వాన్ని ఎదుర్కోవాలంటే ఇతరులపై ఆధారపడకుండా యువత తన కాళ్లపై తాను బతికేందుకు స్వసక్తితో ముందుకు కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గణిపాక సాంబయ్య నియామకం



వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20(తీన్మార్ న్యూన్): గీసుగొండ మండలం మోగిలిచర్ల గ్రామానికి చెందిన గనిపాక సాంబయ్య ను మాదిగ హక్కుల దండోరా అనుబంధ సంఘమైన మాదిగ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియామకం చేస్తూ మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గనిపాక ప్రదీప్ మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ శుభాకాంక్షలు తెలియజేశారు. మాదిగ హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పోరాడాలని పిలుపునిచ్చారు, నియామకానికి సహకరించిన ప్రదీప్ కు సాంబయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక



కమ్మర్ పల్లి: మండలంలోని కోన సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుపాల్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక నిర్వహించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గా నస్రిమ బేగం, కన్వీనర్ గా బద్రి మధుపాల్, సభ్యులుగా పత్రి నందిని (ఎస్సీ), మునిగంటి మౌనిక, గాజనబోయిన మమత, సుద్దపల్లి లత(ఎస్సీ), గణపురం సింధు, కట్ట విజయ, గోపు సంధ్య(ఎస్సీ), తమ్మల్ల లత, గుమ్ముల స్వప్న, పత్రి లత, జక్కుల రూప, కల్ల రాజేశ్వరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు పాఠశాల తరఫున పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుపాల్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా పాటుపడతామ న్నారు. విద్యార్థులు కూడా క్రమశిక్షణతో మంచిగా చదివి, మంచి గ్రేడ్లు సాధించడం ద్వారా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, దామోదర్, లక్ష్మీనరసయ్య, గణేష్, కల్పన, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యర్థులపై 'ప్రైవేటు కన్ను'!



దిల్లీ: లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో దేశవ్యాప్తంగా రాజకీయ వేడి రాజుకుంది. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు, టికెట్లు కోరుతున్న ఆశావహులు..

వారి ప్రత్యర్థులు, సహచరుల కదలికలపై దృష్టి పెడుతున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు కూడా ఇతర పార్టీల వ్యూహాలను పసిగట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందుకోసం ప్రైవేటు వ్యక్తులనూ నియమించుకుంటున్నాయి. దీంతో ప్రైవేటు డిటెక్టివ్ ఏజెన్సీలకు భారీ గిరాకీ పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

రాజకీయ ఫిరాయింపులు, క్యాంపులు మార్చడం వంటి వ్యవహారాల నేపథ్యంలో.. కీలక సమాచారాన్ని ప్రత్యర్థులకు అందించే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచే పనిని డిటెక్టివ్ ఏజెన్సీలకు రాజకీయ పార్టీలు అప్పగిస్తున్నాయట. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఎవరు పార్టీలు మారే అవకాశం ఉందనే విషయాన్ని గుర్తించడం వీరి పని. అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు ఎంత ఖర్చుచేసేందుకైనా రాజకీయ పార్టీలు వెనకాడటం లేదని నిఘా సంస్థలు చెప్పడం గమనార్హం.

**అభ్యర్థుల చరిత్రపై..**

ప్రత్యర్థుల అవినీతి, నేర చరిత్ర, కుంభకోణాలు, అక్రమ సంబంధాలు, వీడియో సంబంధిత సమాచారం, అనుసరించాల్సిన వ్యూహాలే ప్రధాన అంశాలుగా డిటెక్టివ్‌లను నియమించుకుంటున్నారు. ప్రత్యర్థులతో తమ సహాయకులు, సిబ్బంది కుమ్మక్కు అవుతున్నారా? అనే విషయాన్ని ముందుగానే పసిగట్టేందుకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు ఆసక్తి చూపుతున్నారు. అభ్యర్థుల జాబితాలో పేర్లు లేకపోవడంతో నిరాశకు గురైన వారితోపాటు, సీటు పొందిన వారు తమ ప్రత్యర్థుల బలాలను తెలుసుకునేందుకు డిటెక్టివ్‌లను సంప్రదిస్తున్నారని దిల్లీ కేంద్రంగా పనిచేసే జీడీఎక్స్ డిటెక్టివ్స్ లిమిటెడ్ ఎండీ మహేశ్ చంద్ర శర్మ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నిఘా అనేది ఎంతోకాలంగా ఉందన్నారు.

ఎన్నికల తేదీలు ప్రకటించడానికి కొన్ని నెలల ముందు నుంచే రాజకీయ పార్టీలు వీరిని నియమించుకున్నట్లు సిటీ ఇంటెలిజెన్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఎండీ రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. కేవలం ప్రత్యర్థుల సమాచారమే కాకుండా అభ్యర్థుల బలాలు, ఎన్నికల్లో విజయం సాధిస్తే పదవుల నిర్వర్తించే సామర్థ్యాలపైనా నివేదికలు రూపొందించాలని కోరుతున్నట్లు చెప్పారు.

**పార్టీల వ్యూహాలపైనా..**

అభ్యర్థులే కాకుండా పార్టీలకు నగదు, మద్యం ఎక్కడ నుంచి వస్తోంది?, వాటిని ఎక్కడ నిల్వ చేస్తున్నారు? పంపిణీ చేసేందుకు ఎటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారు? వంటివి కనిపెట్టే పనులను డిటెక్టివ్‌లకు అప్పగిస్తున్నట్లు రాజీవ్ కుమార్ వెల్లడించారు. ప్రత్యర్థుల ప్రజాదరణతో పోలిస్తే తమ అభ్యర్థి బలాబలాలు, రాజకీయాల్లో కొత్త ముఖాలను దించే అంశంపైనా తమను సంప్రదిస్తున్నారని దిల్లీ కేంద్రంగా పనిచేసే మరో డిటెక్టివ్ ఏజెన్సీ ఎండీ నమాన్ జైన్ పేర్కొన్నారు. సమగ్ర సర్వేల ద్వారా ఎన్నికల ఫలితాలను కూడా అంచనా వేయడం మరో ముఖ్య అంశమన్నారు. ఇలా ఎన్నికల ప్రచార సమయంలో డిటెక్టివ్‌ల పాత్ర ఇటీవల గణనీయంగా పెరిగిందని తెలిపారు.

# మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకం

**– నాటి పోరాటానికి మతం రంగు పూస్తున్న బీజేపీ : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

**– ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి కార్యక్రమాలు**




తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయునిగూడెంలో మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యులు నిర్మించిన మల్లు స్వరాజ్యం స్మారక కళావేదికను జూలకంటి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. ఈ తరానికి ఆమె ఒక స్ఫూర్తి అని, ఆమె పోరాటం అందరికీ ఆదర్శమని అన్నారు. తుపాకీ పట్టి నిజాంను గడగడలాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆనాటి అమరవీరుల త్యాగానికి ద్రోహం చేసినట్టు అవుతుందన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరిపైనా ఉందన్నారు. దేశంలో మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న బీజేపీ కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజ్యమని, ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. మహిళ ఉద్యమానికి స్వరాజ్యం దిక్సూచి అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ రాజకీయ నాయకులు పాదూరి కరుణ, సీపీఐ(ఎం) నాయకులు తదితరులు పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూలమాల లేసి నివాళి అర్పించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించిన మల్లుస్వరాజ్యం వర్ధంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పాల్గొని నివాళి అర్పించారు. ఆమె ఆశయాలకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. జీకే అన్నారంలో ఐద్వా ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. భువనగిరి పట్టణంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ప్రభుత్వాల మహిళా వ్యతిరేక విధానాలపై వీరనారి మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలని ఐద్వా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆలేరు మండల కేంద్రంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక విజ్ఞాన కేంద్రంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు.

# నెలరోజుల్లోనే ఎన్‌డీఎస్ఏ ప్రాథమిక నివేదిక ?

**– మరోసారి డిజైన్, నిర్మాణాల పరిశీలన**

**– నేడు నిపుణుల కమిటీ రాక**



హైదరాబాద్: జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ(ఎన్‌డీఎస్ఏ) నియమించిన నిపుణుల కమిటీ కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంపై నెలరోజుల్లోనే ప్రాథమిక నివేదికను ఇచ్చే ప్రయత్నాల్లో ఉంది. ఈమేరకు అధ్యయనాన్ని వేగిరం చేసింది. పరిపాలన అంశాలతోపాటు నిర్మాణ విషయాలపై మరింత అవగాహన కోసం బుధ, గురువారాల్లో మరోసారి రాష్ట్రానికి రానుంది. హైదరాబాద్‌లోని జలసౌధతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్, నిర్మాణాలను మరోసారి పరిశీలించనుంది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర జలశక్తి శాఖ పర్యవేక్షణలో చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీని నియమించిన సంగతి తెలిసిందే. తొలిదశ పర్యటనలో అధికారులతో భేటీ కావడంతోపాటు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ప్రణాళికలు, నిర్మాణం, ఇతర సాంకేతిక, భౌతిక అంశాలపై దృష్టిసారించింది. అధికారుల నుంచి 19 అంశాలపై సమాచారం కావాలని అడిగింది. తాజాగా ఈనెల 20, 21 తేదీల్లో పర్యటన సందర్భంగా డిజైన్లను ఇంకోసారి పరిశీలించాలని నిర్ణయించింది. అలాగే నిర్మాణాలనూ తనిఖీ చేయనుంది. ఈమేరకు రాష్ట్ర సాగునీటి శాఖకు ఎన్‌డీఎస్ఏ సభ్య కార్యదర్శి అమితాబ్ మీనా లేఖ రాశారు. ఇదిలావుండగా ప్రాజెక్టుల ప్రణాళిక, సాధారణ అంశాలు, డీపీఆర్ రూపకల్పన, హైడ్రాలజీ, పరిశోధన, సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, నిర్మాణం, నాణ్యతా తనిఖీలు, అపరేషన్, నిర్వహణ తదితర అంశాలను మరోసారి అధ్యయనం చేయనుంది. ప్రాజెక్టు పనుల్లో భాగస్వాములైన ప్రతిఒక్కరూ పర్యటన సందర్భంగా అందుబాటులో ఉండాలని ఆదేశించింది. దీంతో ఎన్‌డీఎస్ఏ నిపుణుల బృందం రెండోసారి రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో సాగునీటి శాఖ అధికారుల్లో చర్చ ప్రారంభమైంది. ప్రాథమిక నివేదికను నెల రోజుల్లోనే ఇస్తామని ప్రభుత్వానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే ప్రయత్నంలో ఎన్‌డీఎస్ఏ ఉన్నట్టు సమాచారం.

# కాంగ్రెస్‌లో విలీనమైన జన్ అధికార్ పార్టీ

దిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు నెల ముందే పప్పూయాదవ్ బుధవారం తన జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆయన ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్, ఆ పార్టీ నేత తేజస్వీ యాదవ్‌లను కలిశారు. లాలూప్రసాద్‌తో నాకు రాజకీయ సంబంధాలు లేవని, ఓ ఆలోచనను పంచుకోవడం కోసం తామందరం కలిశామని ఆయన తెలిపారు. సీమాంచల్, మిథిలాంచల్‌లలో భాజపాను ఎలాగైనా అడ్డుకోవాలన్నదే తమ ప్రయత్నమని తెలిపారు. తేజస్వి యాదవ్ పార్టీలో నమ్మకంగా పనిచేస్తూ రాహుల్ గాంధీ హృదయాన్ని గెలుచుకున్నారు. మేము ఈ ఎన్నికల్లో మాత్రమే కాదు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుస్తాము. భాజపా ఓటమి, బలహీనవర్గాల అభివృద్ధే మా ధ్యేయం అని పప్పూయాదవ్ అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకత్వంతో కలిసి పోరాడతాం. ప్రజల హృదయాన్ని గెలుచుకున్నవారే ఈ దేశానికి ప్రధాని అవుతారు అని ఆయన పేర్కొన్నారు.

# ప్రాణం తీసిన చేపల వేట.. చెరువులో పడి ఇద్దరు మృతి



హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో చేపల వేటకు వెళ్లి ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడ్డారు.

ఈ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మక్తగూడలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కిష్టయ్య, వెంకటేష్ అనే ఇద్దరు వ్యక్తులు చేపలు పట్టేందుకు చెరువద్దకు వెళ్లారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కిష్టయ్య, వెంకటేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చిన్నారి లక్షితపై దాడి చేసి చంపిన చిరుత గుర్తింపు

తిరుమల : అలిపిరి కాలినడక మార్గంలో గత ఏడాది ఆగస్టు 12న చిరుత దాడిలో చిన్నారి లక్షిత మతి చెందిన విషయం తెలిసిందే. చిన్నారి లక్షితపై దాడి చేసి చంపిన చిరుతను అటవీశాఖ అధికారులు గుర్తించారు. టిటిడి బంధించిన నాలుగో చిరుతగా దీన్ని నిర్ధారించారు. జూపార్కులోనే దీనిని సంరక్షించాలని టిటిడి నిర్ణయించింది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేశారు

# వనస్థలిపురంలో సిలిండర్ పేలుడు .. ఉలిక్కిపడిన స్థానికులు



హైదరాబాద్: వనస్థలిపురం రైతుబజార్ సమీపంలో పెను ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంక్ ముందు ఉన్న బ్రెడ్ ఆమ్లెట్ షాప్‌లో బుధవారం సాయంత్రం గ్యాస్ సిలిండర్ పేలింది.

పేలుడు శబ్దానికి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటల్లో షాపు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో.. ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. గ్యాస్ సిలిండర్ పేలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# 8 కోట్ల వలస కార్మికులకు రేషన్ కార్డులివ్వాలి



## సుప్రీంకోర్టు ఆదేశం

ఢిల్లీ : 8 కోట్ల మంది వలస కార్మికులకు రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది.

ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన ఎనిమిది కోట్ల మంది వలస కార్మికులకు జాతీయ ఆహార భద్రతా చట్టం పరిధిలోకి రాని వారికి రేషన్ కార్డులు అందించాలని ఏప్రిల్ 2023లో జారీ చేసిన ఉత్తర్వుల అమలులో జాప్యంపై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పోర్టల్‌లో 28.6 కోట్ల మంది రిజిస్టర్లు ఉన్నారు. ఇందులో 20.63 కోట్ల మంది రేషన్ కార్డు డేటాలో చోటు దక్కించుకున్నారు. ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న మిగిలిన ఎనిమిది కోట్ల మంది వలస మరియు అసంఘటిత రంగ కార్మికులకు రెండు నెలల్లో రేషన్ కార్డులు అందించాలని జస్టిస్ హిమా కోహ్లీ నేతృత్వంలోని బెంచ్ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఉద్యమకారులు అంజలి భరద్వాజ్, హర్ష్ మందర్, జగదీప్ చోకర్ తరఫు న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, చెరిల్ డిసౌజా లేవనెత్తిన వాదనలపై కోర్టు విచారణ చేపట్టింది. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఆహార భద్రత చట్టం యొక్క రక్షిత గొడుగు వెలుపల 10 కోట్ల కంటే ఎక్కువ మంది కార్మికులు మిగిలి ఉండవచ్చని శ్రీ భూషణ్ వాదించారు. ప్రతి వలస కార్మికుడిని రేషన్ కార్డు జాబితాలో త్వరితగతిన చేర్చడం సంక్షేమ రాజ్యం యొక్క విధి అని కోర్టు గత సంవత్సరం పేర్కొంది.

# బీఈలో కలరా టీకా ఉత్పత్తి.. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ చేస్తున్న ఐవీఐ సంస్థ




హైదరాబాద్: నగరానికి చెందిన బయోలాజికల్ ఈ సంస్థ మరో కొత్త వ్యాక్సిన్ ఉత్పత్తిని ప్రారంభించనున్నది. ఓరల్ కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం అంతర్జాతీయ వ్యాక్సిన్ ఇన్‌స్టిట్యూట్(ఐవీఐ), బీఈ మధ్య ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే.

అయితే ఇవాళ్టి నుంచి బీఈ సంస్థకు ఓసీవీ-ఎస్‌కు చెందిన టెక్నాలజీని ఐవీఐ సంస్థ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నది. సురక్షితమైన, సమర్థవంతమైన, అందరికీ అందుబాటులో ఉండే రీతిలో ఐవీఐ సంస్థ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే నోటి ద్వారా వేసుకునే కలరా వ్యాక్సిన్ ఉత్పత్తి కోసం గత ఏడాది నవంబర్‌లో ఐవీఐ, బీఈ మధ్య లైసెన్స్ అగ్రిమెంట్ జరిగింది. ఆ ఒప్పందం ఆధారంగా నేటి నుంచి ఐవీఐ సంస్థ టెక్నాలజీ బదిలీ ప్రారంభించింది. బయోలాజికల్ ఈ సంస్థకు చెందిన ల్యాబరేటరీల్లో ఆ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా కలరా వ్యాధి విస్తరిస్తున్నదని, ఈ నేపథ్యంలో అతి తక్కువ ధరకే వ్యాక్సిన్ తయారు చేయాలన్న సంకల్పంతో ఐవీఐ, బీఈ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.

టీకా తయారీ కోసం జరిగే టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ 2025 నాటికి ముగుస్తుందని బీఈ సంస్థ తన ప్రకటనలో వెల్లడించింది. ఇండియాతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు కావాల్సిన కలరా వ్యాక్సిన్‌ను బీఈ సంస్థే ఉత్పత్తి చేయనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పేదరికంతో ముడిపడి ఉన్న కలరా లాంటి కొన్ని ఇన్‌ఫెక్షన్ వ్యాధులను నియంత్రించేందుకు తాము బీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఐవీఐ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జీరోమ్ కిమ్ తెలిపారు. కలరా టీకా ఉత్పత్తి కోసం ఐవీఐతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషకరంగా ఉందని బయోలాజికల్ ఈ సంస్థ ఎండీ మహిమ ధాట్ల తెలిపారు. కేవలం వ్యాధులను నియంత్రించడమే తమ లక్ష్యం కాదు అని, ఐవీఐతో ఒప్పందం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆ టీకాలను అందుబాటులోకి తీసుకురావడం తమ ఉద్దేశం అని మహిమ ప్రకటనలో పేర్కొన్నారు. కలరా(అతిసార) వ్యాధి భయంకరమైందని, అయితే కలరా నియంత్రణకు ఓరల్ కలరా టీకా ఆవశ్యకత కీలకమైందని, ప్రపంచవ్యాప్తంగా వ్యాధి వ్యాపిస్తున్న నేపథ్యంలో.. టీకాలు అందుబాటులో ఉండడం కూడా ముఖ్యమని, బీఈ లాంటి ఉత్పత్తి సంస్థలు మార్కెట్‌లో ఉన్న కారణంగా.. భవిష్యత్తులో డిమాండ్‌కు తగినట్లు టీకాలు అందుబాటులో ఉంటాయని ఐవీఐ కలరా ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ జులియా లించ్ తెలిపారు.

# నకిలీ వార్తల విస్తరణతో జర్నలిజం సమగ్రతకు పెనుముప్పు

**- ప్రజల గొంతుకలు కావాలి మెరుగైన సమాజం ఆవిష్కరణే లక్ష్యం**

**- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశాంక్‌గోయల్**

**- ఎంసీహెచ్చార్డీలో వియత్నాం జర్నలిస్టులు, : అధికారులకు శిక్షణ ప్రారంభం**



హైదరాబాద్: సమాచార సంభాషణను సులభతరం చేయడం, జవాబుదారీతనం పెంపొందించడం, పారదర్శకతను ప్రోత్సహించడంలో మీడియా నిపుణుల పాత్ర చాలా కీలకంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయెల్ అన్నారు. జర్నలిజం, ప్రజాసంబంధాలు కేవలం వత్తులు మాత్రమే కాదనీ, ఇవి ఏ ప్రజాస్వామ్య సమాజానికైనా అనివార్యమైన మూల స్థంభాలని అన్నారు. ఈ వత్తిలోని వారు ప్రజల గొంతుకలుగా పనిచేస్తారని అభిప్రాయపడ్డారు. పత్రికల్లో సమాచారం ప్రజలను చైతన్యవం తమవుతారనీ,తద్వారా వారు నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మెరుగైన సమాజాలను ఆవిష్కరించే విషయంలో జర్నలిజం ప్రజా సంబంధాలు ఎక్కువగా ప్రభావం చూపుతు న్నాయని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్చార్డీ సంస్థలో వియత్నాం అధికారులు, జర్నలిస్టులకు "జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్" అంశంపై ఏర్పాటు చేసిన రెండు వారాల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించి అధ్యక్షోపన్యాసం చేశారు. భారత సాంకేతిక, ఆర్థిక సహకార (ఐటీసీ) కార్యక్రమం కింద భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదన్నారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వేదికలు ఫేస్‌బుక్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ , లింక్డన్ తదితర సంస్థలు మీడియా ప్రపంచంలో తీవ్ర పరివర్తనను తీసుకొచ్చాయని వివరించారు. "ఇది కేవలం మార్పు కాదు: ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్ తో సహా కొత్త సాధనాలు, సాంకేతికతలతో నడిచే విప్లవం" అని వ్యాఖ్యానించారు. "అయితే, ఈ పురోగతిలో గణనీయమైన సవాళ్లు ఎదురవుతాయనీ, తప్పుడు సమాచారం, నకిలీ వార్తల విస్తరణ జర్నలిజం యొక్క సమగ్రతకు, ప్రజల విశ్వాసానికి తీవ్రమైన ముప్పును కలిగిస్తున్నదన్నారు. కచ్చితత్వం, నిష్పాక్షికత, నైతికత సూత్రాలను సమర్థించడం మీడియా నిపుణులపై ఉన్న బాధ్యత అని వివరించారు. వేగంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో మీడియా, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ల పాత్ర గతం కంటే బాగా పెరిగిందన్నారు. కేవలం వార్తలు రాసే దూతలుగానేగాక నిష్పాక్షికమైన ఈ సందర్భంగా డాక్టర్ శశాంక్ గోయల్ కోర్సు మాన్యువల్‌ను విడుదల చేశారు. సీఎల్పీ కోర్సు డైరెక్టర్ సీపీఏ అధికారి డాక్టర్ మాధవి రావులపాటి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ నిపుణులచే పలు సెషన్లను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్, ఢిల్లీ, ఆగ్రాలో బహుళ స్థాయి క్షేత్ర సందర్శనలూ ఉంటాయన్నారు. సీనియర్ అకడమిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ మహ్మద్ అబ్బాస్ అలీ వియత్నాం నుంచి విచ్చేసిన అధికారులకు స్వాగతం పలికారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బోయినపల్లి అభిషేక్‌కు మధ్యంతర బెయిల్




ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. నిందితుల్లో ఒకడైన బోయినపల్లి అభిషేక్ కు సుప్రీంకోర్టు ఐదు వారాల షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

అలాగే ఈ కేసులో నిందితుడిగా ఉన్న అభిషేక్.. ట్రయల్ కోర్టు అనుమతితో హైదరాబాద్ వెళ్లాలని ఆదేశించింది. దీంతో పాటు.. ఆయన విదేశాలకు వెళ్ళడానికి వీలు లేదని.. పాస్ పోర్ట్ సరెండర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కాగా ఈ కేసులో ఇప్పటికే ఢిల్లీకి చెందిన మంత్రిని అరెస్ట్ చేసి జైలుకు పంపగా, ప్రస్తుతం ఎమ్మెల్సీ కవిత ఈ కేసులో ఈడీ అధికారులో కస్టడిలో విచారణను ఎదుర్కోంటున్నారు.

# ఫాసిస్టు చట్రంలో దేశం బందీ అయింది కవులు మౌనాన్ని వీడాలి

**- సమస్యలపై అక్షరాలను ఎక్కు పెట్టండి : కవి సమ్మేళనంలో బెంగాలీ కవయిత్రి మౌమితా ఆలం**




హైదరాబాద్: "మణిపూర్ మండి పోతోంది. కాశ్మీర్ రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మహిళలు, దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, అట్టడుగు వర్గాల ప్రజలు అడుగడుగునా అణచివేతకు గురవుతున్నారు. దేశం ఫాసిస్టు చట్రంలో బందీ అయింది. కవులు మౌనాన్ని వీడాలి. సమస్యలు, బాదలు, అణచివేతకు వ్యతిరేకంగా అక్షరాలను ఎక్కుపెట్టాలి" అని ప్రముఖ బెంగాలి కవయిత్రి మౌమితా ఆలం పిలుపు నిచ్చారు. ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సాహితి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన "కవి సమ్మేళనం" కార్యక్రమంలో ఆమె ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. "సాహిత్యం ప్రజా సమస్యలను ప్రశ్నించే ముఖ్యమైన వేదిక, వాటి మూలాల్ని కవులుగా మనం నిత్యం ప్రశ్నిస్తూనే ఉండాలి. నా రచనలన్ని ఆ కోవలోనే సాగాయి. మణిపూర్ అల్లర్లు, ఆర్టికల్ 370, సీఏఏ, గౌరీ లంకేష్ హత్య, వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని అసువులు బాసిన రోహిత్ వేముల, గాజా మారణ కాండను కవిత్వం ద్వారా ప్రపంచానికి చెప్పాను. అట్టడుగు వర్గాల బాధలను వినిపించాను, వినిపిస్తూనే ఉంటాను" అని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఐయామ్ఏ ముస్లిం ఉమెన్ అనే కవిత ద్వారా దేశంలో ముస్లిం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అక్షరాలను సంధించాను. దేశం వెలిగిపోతోంది, అభివృద్ధి చేందిందని పాలకులంటున్నారు. భారత దేశం ఎక్కడ అభివృద్ధి చెందిందో ఫుట్ పాత్ పక్కన బతుకుతున్న కూలీ నడగండి.. మీకు సమాధానం దొరకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో కవులు, రచయితలు తమ కలాలకు పదును పెట్టి సమస్యలపై యుద్ధం చేయా లని సూచించారు. కవి సమ్మేళ నానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలంగాణ సాహితి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఆనందాచారి మాట్లాడుతూ కవులు రాజకీయా లకు అతీతులు కారు ఎన్నికలు సమీపంలో ఉన్న ప్రస్తుత తరుణంలో వాటిని ఇతి వృత్తంగా చేసుకుని ఓటు హక్కు వినియోగం, మంచి నాయకులను ఎన్నుకోవడం వరకు తమ కవితలతో ప్రజలను చైతన్య వంతం చేయాలని పేర్కొన్నారు. బెంగాల్‌లోని మారుమూల గ్రామంలో పుట్టిన కవయిత్రి మౌమితా ఆలం మాదిరిగా ప్రజా సమస్యలను ప్రతిబింబించే రచనలు చేయాలని సూచించారు. రక్త మోడుతుంటే వెన్నెల గురించి ఎలా రాయమంటా రంటూ ఆమె సమాజాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. పీవోడబ్ల్యూ సంధ్య మాట్లాడుతూ చెరబండ రాజు, శ్రీశ్రీ కవిత్వం ఒకప్పుడు సమా జాన్ని కదిలించిందనీ, అలాంటి కవిత్వం నేడు దరిదాపుల్లో కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తూర్పు బెంగాల్‌లోని నక్సల్బరీ ప్రాంతం నుంచి వచ్చిన మౌమితా ఆ లోటును పూడ్చుతున్నారని కొనియాడారు. మౌమితా రాసిన కవిత "నేను ముస్లిం మహిళను అమ్మకానికి అంగడి సరుకును కాను" తెలుగు అనువాదాన్ని కవయిత్రి సలిమా ఈ సందర్భంగా చదివి వినిపించారు. ఏబూషి నర్సింహ అధ్యక్షత వహించగా, రామకృష్ణ చంద్రమౌళి సమన్వయ కర్తగా వ్యహరించిన కవి సమ్మేళనంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు తమ కవితలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి రేఖ, తంగిరాల చక్రవర్తి, శరత్ సుదర్శి, ఇతర కవులు పాల్గొన్నారు.

# నమ్మి నానబోస్తే... పుచ్చి పురుగులైంది..!




చిలుకూరు: బై బ్యాక్ పెట్టుబడుల పేరుతో ప్రజలను నమ్మించి హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే జేవీ బిల్డర్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ రియల్ ఎస్టేట్ కంపెనీ రూ.500 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేసిన విషయం తెలిసిందే. ఆ కంపెనీ వేర్లు సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలానికి కూడా విస్తరించి ఉండటం విస్మయానికి గురి చేస్తోంది. జనగాం శివారులో తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి బై బ్యాక్ ఆఫర్ అని రూ. లక్ష చెల్లిస్తే నెలకు రూ.8 వేల వడ్డీ చొప్పున 20 నెలలకు రూ. 1.60 లక్షలు వస్తాయని ప్రజలను నమ్మించారు. అందుకుగాను కుంటల లెక్కన భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. ఈ దందా కోసం ఆ కంపెనీ యజమానులు వేలూరి లక్ష్మీనారాయణ, జ్యోతి దంపతులు భారీ స్థాయిలో ఏజెంట్లను నియమించారు. వారిచ్చే అధిక కమిషన్లకు ఆశపడి మండలానికి చెందిన పలువురు కంపెనీ ఏజెంట్లుగా చేరారు. తమ బంధువులు, స్నేహితులతో కంపెనీలో అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టించారు. కోట్ల రూపాయల్లో ఈ కంపెనీకి ఏజెంట్లు ప్రజల నుంచి పెట్టుబడులు సమకూర్చారు. రూ. 20 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన వారు మండలంలో ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. కానీ నేటికీ పెట్టుబడి పెట్టిన ఏ వ్యక్తికీ భూమి అప్పగించలేదు. ఈ దందా కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించినట్లు తెలుస్తోంది. రూ. కోట్లలో పెట్టుబడులు పెట్టించిన నియోజకవర్గానికి చెందిన ఏజెంట్లు ప్రజల నుంచి ఒత్తిడి పెరగడంతో భవిష్యత్ కార్యాచరణ కోసం హైదరాబాద్‌లో ఒకచోటకు చేరినట్లు తెలిసింది. 'దిశ' కు తెలిసిన సమాచారం మేరకు కొందరు ఏజెంట్లకు ఫోన్ చేయగా అవి స్విచాఫ్ వస్తున్నాయి. మండలానికే చెందిన ఒక విశ్రాంత సైనికోద్యోగి హైదరాబాద్‌లోని ఆ సంస్థ కార్యాలయంలో సెక్యూరిటీ విభాగంలో పని చేశాడు. అతనికి కొన్ని నెలల వరకు భారీ స్థాయిలో వేతనం ఇచ్చారని సమాచారం. గత కొన్ని నెలలుగా అసలు వేతనమే నిలిపి వేశారని తెలుస్తోంది. తీరా ఆ కంపెనీయే చివరికి బోర్డు తిప్పేసింది. ఆ బోగస్ కంపెనీ యజమానులు లక్ష్మీనారాయణ, జ్యోతి ఇటీవల కొన్ని నెలల క్రితం కోదాడ సమీపంలోని ఎర్రవరం జ్వాలా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చి వెళ్లారని పలువురు అంటున్నారు. నమ్మి మోసపోయిన పెట్టుబడిదారులు లబోదిబోమంటున్నారు.

# తెలంగాణ గ్రౌండ్‌వాటర్ డివైనర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

**- నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక**

**- అధ్యక్షులు కళింగ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి**



హైదరాబాద్: తెలంగాణ గ్రౌండ్ వాటర్ డివైనర్స్ అసోసియేషన్ ఆవిర్భవించింది. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలోగల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం నూతన రాష్ట్ర కమిటీని ప్రతినిధులు ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా చంద్రమౌళిగుప్త, అధ్యక్షులుగా కళింగ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా యాదగిరి, టి మాధవ్, మధుసూదన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా వీరయ్య, పి స్వామి, ఐ శ్రీను, గౌరవ సలహాదారులుగా ప్రశాంత్, మూడ్ శోభన్ నాయక్, కోట రమేష్ ఎన్నికయ్యారు. హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ శాస్త్రీయ పద్ధతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులకు నీరందించాలని ప్రభుత్వానికి సూచించారు. అందుకు సాధ్యమైనంత వరకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆశాస్త్రీయ భావజాలం నుంచి శాస్త్రీయ పద్ధతుల వైపు రైతులు ప్రయాణం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్ బంక్‌లో ఘరానా మోసం.. లీటర్ పెట్రోల్ అడిగితే అర లీటర్ పెట్రోల్ పోసిన వైనం



జడ్చర్ల : పెట్రోల్ బంక్ లో ఘరానా మోసానికి తెరలేపారు బంకు నిర్వాహకులు లీటర్ పెట్రోల్ కు బదులుగా అర లీటర్ పెట్రోల్ పోస్తూ వినియోగదారులను నిలువెత్తున ముంచుతున్నారు.

ఈ ఘటన అక్రమ సంపాదనకు తెరలేపిన వైనం జడ్చర్ల పట్టణంలో ఇంద్ర నగర్ కాలనీ శ్రీనివాస థియేటర్ సమీపంలో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో మంగళవారం సాయంత్రం వెలుగులోకి వచ్చింది. జడ్చర్ల మండల పరిధిలోని గోపుల్లాపూర్ గ్రామానికి చెందిన అంజి అనే యువకుడు మార్గ మధ్యలో తన ద్విచక్ర వాహనం ఆగిపోవడంతో సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వెళ్లి లీటర్ బాటిల్ లో లీటర్ పెట్రోల్ పోయాల్సిందిగా డబ్బులు చెల్లించాడు. దీంతో పెట్రోల్ బంక్ నిర్వాహకులు సిబ్బంది లీటర్ పెట్రోల్ కు మీటర్ ఫీడింగ్ చేయగా అందులో అర లీటర్ మాత్రమే పెట్రోల్ రావడానికి గమనించి వినియోగదారుడైన అంజి కంగుతిన్నాడు. ఇదేందని నిలదీస్తే ముందుగా నువ్వు అర లీటర్ కి డబ్బులు ఇచ్చావని బుకాయించారు. ఆ తర్వాత 100 రూపాయల పెట్రోల్ పోశామని బంక్ సిబ్బంది వినియోగదారుడైన అంజి పై ఎదురుదాడికి దిగారు. దీంతో అంజి బంక్ సిబ్బందితో వాదన పెట్టుకున్నాడు. అదే సమయంలో పెట్రోల్ పోయించుకోవడానికి వచ్చిన వినియోగదారులు అంజికి మద్దతుగా నిలిచారు. దీంతో పెట్రోల్ బంకు నిర్వాహకులు బంకులో కరెంటు పోయి రావడంతో ఆన్లైన్ లో పొరపాటు జరిగిందని తప్పును ఒప్పుకున్నారు. దీంతో వినియోగదారులు లీటర్ బాటిల్ లో పెట్రోల్ పోసుకున్నందుకు వీరి బండారం బయటపడిందని ఇలా ఇదివరకు ఎంత మందిని మోసం చేశారని, లీటర్ బాటిల్ లో పెట్రోల్ పోసుకోకుండా ఉండుంటే అందరికీ అదే విధంగా పెట్రోల్ పోస్తూ మోసం చేసేవారు కదా అని వినియోగదారులు ముకుమ్మడిగా బంక్ నిర్వాహకులను నిలదీశారు. అర లీటర్ పెట్రోల్ పోసిందే కాకుండా, నిలదీసిన వినియోదారుల పట్ల బంక్ సిబ్బంది ఎదురు మాట్లాడటం ఏందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా బంకు నిర్వాహకులను నమ్మే పరిస్థితి లేకపోవడంతో వాహనదారులు అందరూ లీటర్ బాటిల్ లో పెట్రోల్ పోయించుకొని వెళ్లారు. బంకులో యదేచ్ఛగా మోసం జరుగుతున్న ఎల్లవేళలా ప్రేయసించాల్సిన విజిలెన్స్ సివిల్ సప్లై అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇప్పటికైనా మోసానికి పాల్పడిన పెట్రోల్ బంక్ ను సంబంధిత అధికారులు సందర్శించి గత వారం రోజుల నుండి వారి బంకులో వినియోగదారులకు పోసిన పెట్రోల్ ఆన్లైన్ డేటను పరిశీలించాలని మోసానికి పాల్పడిన బంకును సీజ్ చేయాలని వినియోగదారులు పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సవరించాలి

**- డీకే సమరసింహారెడ్డి, ఎం.కోదండరెడ్డి**




హైదరాబాద్: బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని సవరించాలని మాజీ మంత్రి డీ.కే.సరమసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమరసింహారెడ్డి మాట్లాడుతూ 800 టీఎంసీల నీటిలో 64 శాతం వాటా తెలంగాణకు రావాల్సి ఉండగా, మన రాష్ట్రం ఎక్కువగా వాడుకున్నదని కేంద్ర జలవనరుల శాఖ చెప్పడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కోదండరెడ్డి మాట్లాడుతూ బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ద్వారా అన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేస్తూ పక్క రాష్ట్రాలకు ఎక్కువగా నీటి కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు.

# చట్నీస్ హెూటల్స్‌పై ఐటీ దాడులు..

## యజమాని ఇండ్లలోనూ సోదాలు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఐటీ దాడులు కలకలం రేపాయి. ప్రముఖ అల్పాహార ఫ్రాంచైజీ చట్నీస్ హెూటల్స్‌లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. హెూటళ్లతోపాటు వాటి యజమాని ఇండ్లలోనూ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.

సంస్థ యజమామని అట్లూరి పద్మ.. ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిలకు వియ్యంకురాలు కావడం గమనార్హం. ఇటీవలే షర్మిల కుమారుడు రాజారెడ్డితో అట్లూరి పద్మ కుమార్తెకు వివాహం జరిగిన విషయం తెలిసిందే.

అదేవిధంగా హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మేఘనా ఫుడ్స్ ఈటరీస్‌లోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నట్లు సమాచారం. నగరంతోపాటు బెంగళూరులోనూ ఈ ఫ్రాంచైజీలు ఉన్నాయి. అయితే




ఈ దాడులకు సంబంధించి హెూటళ్ల యజమానులతోపాటు ఐటీ అధికారులు ఎలాంటి ప్రకటనా చేయలేదు.

# గడ్చిరోలిలో ఎన్‌కౌంటర్.. నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మృతి

ముంబై: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మహారాష్ట్ర-ఛత్తీస్?గఢ్ సరిహద్దుల్లోని రేపన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న కోలా మరక అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.

ఈ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మృతిచెందారు. వారిని మంచిర్యాల డివిజన్ కమిటీ సెక్రటరీ వర్గీస్, చెన్నూరు ఏరియా కమిటీ కార్యదర్శి మగ్తూ, ప్లాటూన్ సభ్యులు కుర్సంగ్ రాజు, కుడిమెట్ట వెంకటేశ్‌గా గుర్తించారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఇద్దరిపై పోలీసులు శాఖ గతంలో భారీ రివార్డు ప్రకటించింది. వారిపై రూ.36 లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా



గాలింపు కొనసాగుతున్నదని వెల్లడించారు.

# కుక్కల్లో విస్తరిస్తున్న 'పార్వో' వైరస్..

హైదరాబాద్ : కుక్కలు ప్రజల పాలిట ప్రాణాపాయంగా మారుతున్నాయి. ఇన్నాళ్లు చిన్న పిల్లలుపై కుక్కల దాడికి బెంబేలెత్తితే.. తాజాగా కుక్కలకు సోకిన వైరస్‌తో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కుక్కలకు 'పార్వో' వైరస్ వ్యాపించిన ఘటనలు వెలుగు చూశాయి. జనవరి 1 నుంచి మార్చి 15 వరకు 87 కుక్కలకు పార్వో వైరస్ సోకింది. అందులో 15 కుక్కలు మృత్యువాత పడ్డాయి. ఛత్తీస్‌గఢ్‌లోని అన్ని బ్లాకుల్లోని పశువైద్యశాలల్లో ప్రతి రోజు 4 నుంచి 5 కేసులు నమోదవుతున్నాయి. వీటిలో పెంపుడు కుక్కలే ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. రాష్ట్రంలోని నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లో కూడా పార్వో కేసులు వెలుగు చూశాయి. నల్లగొండ జిల్లా పెద్దవూర మండల పరిధిలోని పల్తితండాలో 70కిపైగా కుక్కలకు పార్వో వైరస్ సోకినట్టు పశువైద్యులు



గుర్తించారు. వైరస్ సోకిన కుక్కలకు బొబ్బ లు, పుండ్లు, రక్తం, చీము వస్తుంది. ఆ కుక్కలపై వాలిన దోమలు మనుషులను కుట్ట డం వల్ల చాలా మంది వైరల్ ఫీవర్స్, నొప్పుల బారిన పడుతున్నారు.

# 'ఆజాన్ కోసం హనుమాన్ భజన ఆపమని'.. దుకాణదారుడిపై మూక దాడి

బెంగుళూరు: బెంగుళూరులోని ఒక దుకాణదారుడు ఆజాన్ (ప్రార్థనకు ఇస్లామిక్ పిలుపు) సమయంలో హనుమంతుని భజన వింటున్నాడని ఆరోపిస్తూ అతడిని కొంతమంది వ్యక్తులు కొట్టారు.

ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన నగరంలోని సిద్ధన్న లేఅవుట్‌లో ఆదివారం నాడు చోటుచేసుకుంది. "నేను హనుమాన్ భజన చేస్తున్నాను. నలుగురైదుగురు వ్యక్తులు వచ్చి ఆజాన్‌కి సమయం అని చెప్పారు. నేను సంగీతం ప్లే చేసినట్లయితే నన్ను కొడతామని బెదిరించారు. వారు నన్ను కొట్టారు. కత్తితో పొడిచిపెడతారు అని నన్ను మళ్లీ బెదిరించారు," అని దుకాణదారుడు విలేకరులతో చెప్పాడు.

ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. వీడియోలో.. వాదన చెలరేగుతుంది, దాని తర్వాత వారిలో ఒకరు దుకాణదారుని కాలర్‌తో పట్టుకోవడం కనిపించింది, తరువాతి వ్యక్తి అతనిని కొట్టమని ప్రేరేపిస్తుంది. రెండవ వ్యక్తి కూడా దుకాణదారుని కొట్టాడు. ఆ తర్వాత అతను దుకాణం నుండి బయటకు వస్తాడు. ఈ పోరు హింసాత్మకంగా మారుతుంది. పురుషులు దుకాణదారుని కొట్టడం, అతనిని తన్నడం కూడా కొనసాగుతుంది. దాడి ఆగిన తర్వాత ఇతర వ్యక్తులు వారిని చెదరగొట్టారు. దుకాణదారుడు నెత్తురోడుతున్న రక్తంతో దుకాణానికి తిరిగి వచ్చాడు. నిందితులను సులేమాన్, షానవాజ్, రోహిత్, దయానిష్, తరుణగా




గుర్తించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిందితుల్లో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సెంట్రల్ డీసీపీ తెలిపారు. వారిలో ఇద్దరు ముస్లింలు కాగా ఒకరు హిందువు. "హనుమాన్ చాలీసా ప్లే చేశారా? అని మేము విచారిస్తున్నాము. ఫిర్యాదులో హనుమాన్ చాలీసా ప్రస్తావన లేదు. దుకాణదారుడిపై దాడి చేసిన బృందంలో హిందువులు, ముస్లింలు ఉన్నారు" అని డిసిపి సెంట్రల్ చెప్పారు. మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నటుడు ప్రకాష్ రాజ్ స్పందించారు. సదరు షాపు యజమానిపై దాడికి పాల్పడిన గూండాలను అరెస్ట్ చేసి శిక్షించాలని ట్వీట్ చేశారు. ఏ మతం వారైనా ఇలాంటి పనులు చేస్తే ఉపేక్షించొద్దని పేర్కొన్నారు.

# అయోధ్య రామమందిరం 2,500 ఏళ్లయినా చెక్కు చెదరదు

5వేల మందికి పైగా కార్మికులు రామ మందిర నిర్మాణంలో పాలు పంచుకున్నారని తెలిపారు. ఈ రామమందిరం 2000 నుంచి 2500 సంవత్సరాలకు పాటు చెక్కుచెదరదని స్పష్టంచేశారు. రామ్ లాలా విగ్రహ నిర్మాణం సమయంలో తాము చాలా భిన్నంగా పనిచేశామని మరో ఆర్కిటెక్ట్ యతీందర్ మిశ్రా అన్నారు. అన్నింటిని దృష్టిలో ఉంచుకుని రామ్ లల్లా విగ్రహాన్ని, ఆలయాన్ని నిర్మించినట్లు వెల్లడించారు.

న్యూఢిల్లీలో ప్రారంభమైన సీఎన్ఎన్ న్యూస్ 18.. "రైజింగ్ భారత్ సమ్మిట్" బుధవారం రాత్రి వరకు కొనసాగుతుంది. మంగళవారం ఉదయం కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, నితిన్ గడ్కరీ ప్రసంగించారు. అయోధ్య రామ్ మందిర్ ఆర్కిటెక్ట్ ఆశిష్ సోంపురా, బాలరాముడి నగల డిజైనర్ యతిందర్ మిశ్రా కూడా మాట్లాడారు. మంగళవారం రాత్రి హెూమంత్రి అమిత్ షా ప్రసంగిస్తారు. రాజకీయాలు, కళలు, కార్పొరేట్ ప్రపంచం, వినోదం, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమ్మిట్ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ అద్భుతమైన పరివర్తన ప్రయాణాన్ని అన్వేషించడానికి ఒక వేదికగా నిలుస్తోంది.

రెండవ రోజు విదేశాంగమంత్రి జైశంకర్.. ఇండియాస్ మూమెంట్




అంశంపై మాట్లాడనున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌లో ఏబీ డివిలియర్స్, బ్రెట్ లీ, ఆకాశ్ చోప్రా , అంజుమ్ చోప్రా వంటి ప్రముఖ క్రికెట్ సెలబ్రిటీలు కూడా పాల్గొంటారు. అలిజె అగ్నిహెూత్రి, వెదాంగ్ రైనా, రాజ్‌వీర్ డియోల్, పాలక్ తివారీ వంటి నటీనటులు హాజరవుతున్నారు. 'రైజింగ్ భారత్: లీడింగ్ ఫర్ గ్లోబల్ గుడ్' అనే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ చేసే కీలక ప్రసంగంతో సమ్మిట్ ముగియనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ స్థాయిలో బలీయమైన శక్తిగా పరివర్తన చెందింది. సాంకేతిక ఆవిష్కరణల నుంచి ఆర్థిక స్థితిస్థాపకత వరకు.. అంతర్జాతీయ సమాజంపై చెరగని ముద్ర వేసింది. ఎన్డీయే హయాంలో భారత్ సాధించిన ఈ విజయాలపైనే ప్రధాని మోదీ మాట్లాడతారు.

# పన్ను కట్టలేదని ఇండ్ల గేట్లు జప్తు.. నిర్మల్‌లో మొండి బకాయిదారులపై మున్సిపల్ కొరడా..

నిర్మల్ : పన్ను చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తున్న మొండి బకాయిదారులపై నిర్మల్ మున్సిపాలిటీ అధికారులు కొరడా ఝుళిపించారు. ఇప్పటికే రెడ్ నోటీసులను జారీ చేసిన అధికారులు..

నిర్మల్ పట్టణంలోని ప్రియదర్శినినగర్ కాలనీ, గాజుల్‌పేట కాలనీల్లో సోమవారం పన్నుల వసూలుకు వెళ్లారు. రెండు కాలనీల్లోని ఆరు ఇండ్ల యజమానులు పన్నులు చెల్లించడం లేదు. దీంతో రెవెన్యూ అధికారి అనూప్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆరు ఇండ్ల గేట్లను జప్తు చేసి ట్రాక్టర్లలో తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ ఆడె దినేశ్ ఉన్నారు.



# ఇజ్రాయెల్ దాడి సక్సెస్.. హమాస్ టాప్ కమాండర్ హతం!

వాషింగ్టన్: గాజాపై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్ టాప్ కమాండర్ మర్వాన్ ఇస్సా మృతిచెందాడు. ఈ విషయాన్ని అమెరికా నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్ జేక్ సలివన్ ప్రకటించారు.

ఈ అంశంపై జేక్ సలివన్ తాజాగా మాట్లాడుతూ..'హమాస్‌పై పోరులో ఇజ్రాయెల్ కీలక పురోగతి సాధించింది. మిలిటెంట్ల కీలక బెటాలియన్లపై దాడులు చేయడమే కాకుండా టాప్ కమాండర్లతో సహా వేలమంది ఫైటర్లను ఇజ్రాయెల్ హతమార్చింది. గతవారం ఐడీఎఫ్ దాడుల్లో హమాస్ గ్రూప్ మూడో ర్యాంక్ కమాండర్ మార్వాన్ ఇస్సా మృతిచెందాడు. మిగతా టాప్ కమాండర్లు టన్నెల్స్‌లో దాక్కున్నారు' అని కామెంట్స్ చేశారు.

ఇదిలా ఉండగా.. గత కొన్ని నెలలుగా గాజాపై ఇజ్రాయెల్ దాడులు జరుపుతున్న విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ దాడుల వేల సంఖ్యలో



పౌరులు, హమాస్ నేతలు మృత్యువాడపడ్డారు. కాగా, సెంట్రల్ గాజాలోని ఒక భూగర్భ సొరంగంలో దాక్కున్న ఇస్సా లక్ష్యంగా మార్చి 11న దాడులు జరిగినట్టు ఇజ్రాయెల్ దళాలు పేర్కొన్నాయి. దీంతో, ఇస్సా మృతి ఇజ్రాయెల్‌కు అతిపెద్ద విజయంగా వారు భావిస్తున్నారు.

## తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో..

# రామ్‌దేవ్‌బాబాకు సుప్రీంకోర్టు సమన్లు

దిల్లీ: యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు మంగళవారం సుప్రీంకోర్టు సమన్లు జారీచేసింది. పతంజలి ఆయుర్వేద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆయనతో పాటు మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణ కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో ధిక్కార పిటిషన్‌పై సమాధానం ఇవ్వకపోవడంతో ఈ సమన్లు ఇచ్చింది.

ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో ఆ సంస్థను మందలించింది. తమ ఉత్పత్తులు వివిధ రకాల వ్యాధులను నయం చేస్తాయంటూ 'అసత్య', 'తప్పుదోవ' పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.

అయితే, ఆ ఆ హామీని ఉల్లంఘించడంపై గత నెల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపాలంటూ రామ్‌దేవ్ బాబాకు, ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది.



ప్రకటనల విషయంలోనూ కొన్ని సూచనలు చేసింది. ఇతర వైద్య విధానాలపై ప్రభావం చూపేలా ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ఎలాంటి ప్రచారం చేయొద్దని మరోసారి సూచించింది. అయితే, ఆ నోటీసులకు పతంజలి సమాధానం ఇవ్వడంలో విఫలమైంది. 'మీ ప్రతిస్పందన ఎందుకు దాఖలు చేయలేదు..?' అని జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అమనుల్లాతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణ సమయంలో వారిద్దరు కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది.

# అధిక వడ్డీల ఆశజూపి.. భారీ మోసం!

ఉప్పల్, న్యూస్‌టుడే: తమ సంస్థలో పెట్టుబడులు పెడితే.. అధిక వడ్డీతో పాటు తక్కువ సమయంలోనే భారీగా ఆర్జించవచ్చని మాయమాటలతో నమ్మించిన దంపతులు బోర్డు తిప్పేసిన ఘటన హైదరాబాద్ ఉప్పల్‌లో చోటుచేసుకుంది. రూ.కోట్లలో డబ్బు సమకూర్చుకొని ఉడాయించడంతో బాధితులు సోమవారం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. ఉప్పల్ నల్లచెరువు సమీపంలోని విమల నివాస్‌లో ఏడాది కాలంగా స్థిరాస్తి సంస్థగా చెబుతూ 'జేవీ బిల్డర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' పేరుతో వేలూరి లక్ష్మీనారాయణ (ఎండీ), వేలూరి జ్యోతి (సీఎండీ) దంపతులు ఓ సంస్థను నడిపిస్తున్నారు. ఈ సంస్థను గతంలో బోడుప్పల్, మేడిపల్లిల్లో నడిపించి అక్కడి నుంచి ఉప్పల్‌కు మార్చారు. రకరకాల ఆకర్షణీయమైన స్కీములతో పెట్టుబడుల రూపంలో భారీగా డబ్బులు వసూలు చేశారు. రూ.10 లక్షలు పెడితే ప్రతి 15 రోజులకు రూ.20 వేల వడ్డీతో పాటు అసలు రూ.లక్ష చొప్పున ఇస్తామని వినియోగదారులను నమ్మించారు. పెట్టుబడి పెట్టినవారికి మరింత నమ్మకం కలిగించేందుకు కొందరి పేరిట వ్యవసాయ, వ్యవసాయేతర భూములను కూడా రిజిస్ట్రేషన్ చేశారు.

వీటితో పాటు కొత్త సభ్యులను చేర్పిస్తే పెద్ద మొత్తంలోనే కమీషన్లు ఇస్తామని నమ్మబలికారు. ఈ క్రమంలో వేల మంది ఆకర్షితులై డబ్బులు చెల్లించారు. ఉప్పల్ ప్రాంతానికి చెందిన ఓ బాధితుడు ఏకంగా రూ.18 లక్షలు పెట్టారు. ఏజెంట్‌గా కూడా చేరారు. ఈవిధంగా 500 మందికి పైగా ఏజెంట్లు తయారై.. వేల మందిని స్కీముల్లో చేర్పించారు.



లక్ష్మీనారాయణ, జ్యోతి దంపతులు

కొంతకాలం.. చెప్పిన విధంగా చెల్లింపులు చేయడంతో మరింత మంది ఆకర్షితులయ్యారు. అయితే గత నెల రోజులుగా ఈ సంస్థ ఎవరికీ డబ్బులు చెల్లించడం లేదు. ఫోన్లు చేసినా నిర్వాహకులైన జ్యోతి, లక్ష్మీనారాయణ స్పందించడం లేదు. అనుమానం వచ్చిన కొందరు ఆ సంస్థ ఆఫీస్‌కు వెళ్లగా తాళం వేసి ఉంది. దీంతో బాధితులు 10 మంది ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాము రూ.2.50 కోట్లు మోసపోయినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుల సంఖ్య వేలలోనూ, మోసపోయిన సొమ్ము రూ.కోట్లలోనూ ఉంటుందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


# రూ.1,600 కోట్లు వేతనం.. సమర్థించుకున్న సీఈవో

టెక్ కంపెనీలు కాస్ట్‌కటింగ్ పేరిట భారీగా వేతనాలు అందుకుంటున్న ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటిస్తుంటే కొన్ని సంస్థల సీఈవోలకు మాత్రం కోట్లల్లో వేతనాలు ఉంటున్నాయి.

దీనిపై నెట్టింట చర్చ జరుగుతోంది. తాజాగా రెడ్డిట్ సీఈవో స్టీవ్ హఫ్‌మన్ వేతనం పట్ల చాలా విమర్శలు వచ్చాయి.

దాంతో రెడ్డిట్ సీఈవో స్పందించారు. తన భారీ వేతన ప్యాకేజ్‌ను ఆయన సమర్థించుకున్నారు.

దాదాపు రూ.1600 కోట్ల వేతన ప్యాకేజ్‌ను హఫ్‌మన్ అందుకోవడంపై కోరా, ఎక్స్ వంటి పలు ప్లాట్‌ఫాంలలో యూజర్ల మధ్య హాట్ డిబేట్ సాగింది. ఇంతటి భారీ ప్యాకేజ్ అవసరమా అంటూ యూజర్లు కామెంట్ చేశారు. ఈ వివాదంపై రెడ్డిట్ సీఈవో రెడ్డిట్ వేదికగా క్యూ అండ్ ఏ సెషన్‌లో స్పందించారు. తన సామర్థ్యం ఆధారంగా రెడ్డిట్ బోర్డ్ తన వేతన ప్యాకేజ్‌ను



నిర్ధారించిందని స్పష్టం చేశారు. హఫ్‌మన్ వేతనం ఓ ప్రముఖ పబ్లిక్ కార్పొరేషన్ సీఈవో వేతనానికి దీటుగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సమంత స్థానంలో శ్రుతిహాసన్.. క్రేజీ ఆఫర్ కొట్టేసిన బ్యూటీ



టాలీవుడ్ స్టార్ హీరోల సరసన నటిస్తూ వరుస చిత్రాలతో కెరీర్‌లో దూసుకెళ్తున్నారు నటి శ్రుతిహాసన్ తాజాగా ఆమె క్రేజీ ఆఫర్ సొంతం చేసుకున్నారు. ఎన్.మురారి రచించిన నవల 'అరెంజ్ మెంట్స్ ఆఫ్ లవ్'. దీనిని ఆధారంగా చేసుకుని మనసుని హత్తుకునే చిత్రాన్ని తెరకెక్కించాలని ఫిలిప్ జాన్ భావిస్తున్నారు. 'చెన్నై స్టోరీ'గా ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో కథానాయికగా సమంతను ఎంచుకున్నారు. ఇప్పటివరకూ అది పట్టాలెక్కలేదు. ఇదిలాఉండగా, ఈ ప్రాజెక్ట్‌లో తాజాగా నటి శ్రుతిహాసన్ భాగమయ్యారు. డైరెక్టర్‌కు ధన్యవాదాలు చెబుతూ ఆమె తాజాగా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "చెన్నైకి చెందిన నాకు.. ఆ నగర వైవిధ్యం, ప్రత్యేకతను చూపించే కథలో భాగమయ్యే అవకాశం దక్కడం సంతోషంగా ఉంది" అని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం శ్రుతిని తీసు కోవడం బాగుందని దర్శకుడు పేర్కొన్నారు. ఇందులో శ్రుతిహా సన్ డిటెక్టివ్ పాత్రలో కనిపించనున్నారు. మయోసైటిస్‌తో ఇబ్బందిపడుతోన్న సమంత షూట్స్ నుంచి బ్రేక్ తీసుకున్న విషయం తెలిసిందే.

## అలియా, రణబీర్, విక్కీ కాంబోలో మూవీ.. భన్సాలీ మరో 'ఆషీకీ' తీయబోతున్నారా..!

రణబీర్ కపూర్, అలియా భట్ కలిసి మళ్ళీ తమ సూపర్ హిట్ డైరెక్టర్ తో పని చేయబోతున్నారు. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ తన కొత్త సినిమాని అనౌన్స్ చేశారు. 'లవ్ అండ్ వార్' అంటూ టైటిల్ కార్డుని రిలీజ్ చేసి మూవీ కాస్ట్ ని ప్రకటించారు. ఈ సినిమాలో అలియా భట్, రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటించబోతున్నారు. ఒక గొప్ప ప్రేమ కథని ఈ సినిమాలో చూపించబోతున్నారట. కాగా కొన్నేళ్ల క్రిందట 2019లో సంజయ్ లీలా భన్సాలీ ఒక ప్రకటన చేశారు. 'గంగూబాయి కతియావాడి' తరువాత తన నెక్ట్స్ ప్రాజెక్ట్ మ్యూజికల్ లవ్ స్టోరీగా ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పుడు అలియా, రణబీర్, విక్కీతో ఒక గొప్ప ప్రేమగాథ అంటూ సినిమా అనౌన్స్ చేయడంతో.. భన్సాలీ మరో 'ఆషీకీ' తీయబోతున్నారా..? అనే సందేహం కలుగుతుంది. కాగా ఈ 'లవ్ అండ్ వార్' చిత్రాన్ని 2025 క్రిస్మస్ కి రిలీజ్ చేయనున్నట్లు ఇప్పుడే ప్రకటించేశారు. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో చివరిగా వచ్చిన 'గంగూబాయి కతియావాడి' సినిమాలో అలియా భట్ మెయిన్ లీడ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ పాత్రలో తన నటనతో మెప్పించి నేషనల్ అవార్డుని కూడా అలియా గెలుచుకున్నారు. ఇక రణబీర్ విషయానికి వస్తే.. సంజయ్ లీలానే రణబీర్ ని హీరోగా పరిచయం చేశారు. 'సావరియా' సినిమాతో రణబీర్.. హీరోగా తన యాక్టింగ్ కెరీర్ ని స్టార్ట్



చేశారు. ఇప్పుడు ఈ సినిమాతో ఈ ముగ్గురు కలిసి పని చేస్తుండడంతో ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్ లో కూడా మంచి అంచనాలు మొదలవుతున్నాయి. రీసెంట్ గా 'యానిమల్' సినిమాతో రణబీర్ తన వైల్డ్‌నెస్ తో బాక్స్ ఆఫీస్ ని బయపెట్టినప్పటికీ.. ఫ్యాన్స్ కి మాత్రం ఎప్పటికి లవర్ బాయ్. ఈ సినిమాతో రణబీర్ మరోసారి హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో రాబోతున్నాడని ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.

## సుధీర్ బాబు రూటు మార్చబోతున్నారా



పేరుకు మహేష్ బాబు మద్దతు ఉన్న మాటే కానీ స్వంతంగా ఎదిగేందుకు కష్టపడుతున్న సుధీర్ బాబుకి గత కొంత కాలంగా ఎన్ని ప్రయోగాలు చేస్తున్నా సరే సక్సెస్ దూరంగా ఉంటోంది. వినడానికి బాగున్నాయనిపించే కథలు తీరా తెరపైకి వచ్చే క్రమంలో దర్శకుల తప్పుల వల్ల డిజాస్టర్లవుతున్నాయి. మామా మశ్చీంద్ర, హంట్, శ్రీదేవి సోడా సెంటర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి వేటికవే కాన్సెప్ట్ పరంగా కమర్షియల్ సబ్జెక్టులు కాదు. అందుకే ఈసారి పద్దతి మార్చి ఒకే సినిమా అనుభవమున్న జ్ఞాన సాగర్ తో హరోం హర చేస్తున్నాడు. పీరియాడిక్ ఇంటెన్స్ డ్రామాగా ఇది రూపొందుతోంది. ఇప్పుడు పాయింట్ దీని గురించి కాదు. నటనకు స్కోప్ ఉంటే హీరోకు ఛాలెంజ్ చేసే నెగటివ్ పాత్రలైనా సరే ఒప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నానని సుధీర్ బాబు సంకేతాలు పంపిస్తున్నట్టు ఇన్ సైడ్ టాక్. అందులో భాగంగా రవితేజ మూవీలో అలాంటి పాత్రే ఒకటి వస్తే ఎస్ చెప్పాలా వద్దాని ఆలోచించే పనిలో ఉన్నట్టు వినికిడి. గతంలో బాలీవుడ్ మూవీ భాగీలో టైగర్ శ్రోఫ్ కి సవాల్ విసిరే విలన్ గా చేసిన క్యారెక్టర్ మంచి గుర్తింపు తెచ్చింది. అయితే ఇక్కడ సెటిలవ్వాలన్న ఉద్దేశంతో మళ్ళీ హిందీ ఆఫర్లు ఏవి వచ్చినా వద్దని చెప్పారు. తెలుగులోనూ అలాంటివి చేస్తే బాగుంటుందన్న ఆలోచన ఉందట. సన్నిహితుల దగ్గర దీని గురించి మాట్లాడుతూ గతంలో సూపర్ స్టార్ కృష్ణ కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు అంతం కాదిది ఆరంభం, మానవుడు దానవుడు లాంటి డ్యూయల్ షేడ్స్ సినిమాలు చేసి హిట్లు కొట్టారు కాబట్టి తానూ ఆ తరహాలో వెళ్తే తప్పేమిటన్న కోణంలో అభిప్రాయం చెప్పారట. అయితే అఫీషియల్ గా ఏదీ బయటికి రాలేదు కాబట్టి ఇదంత ప్రస్తుతానికి గాసిప్ గానే చూడాలి. పుల్లెల గోపీచంద్ బయోపిక్ ఆగిపోవడం సుధీర్ బాబుని వ్యక్తిగతంగా నిరాశపరిచింది. హరోం హర విడుదలను సరైన తేదీ దొరికే దాకా అనౌన్స్ మెంట్ ఇవ్వకపోవచ్చు. మార్చిలో తేవాలని ప్రయత్నిస్తున్నారు.

## ఓటీటీలో రికార్డు సృష్టించిన తమిళ మూవీ.. మరోసారి కాంబో రిపీట్




హీరో విష్ణువిశాల్ నటించిన హిట్ చిత్రాల్లో కట్టకుస్తీ ఒకటి. ఇది తెలుగులో మట్టి కుస్తీ పేరిట విడుదలైంది. 2022 డిసెంబర్‌లో విడుదలైన ఈ మూవీ మంచి విజయాన్ని సాధించింది. విష్ణు విశాల్ తన సొంత బ్యానర్‌లో నిర్మించిన ఈ చిత్రానికి సెల్లా ఆయువు దర్శకత్వం వహించారు. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అంతేకాకుండా గత ఏడాది ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో అత్యధిక ప్రేక్షకులు వీక్షించిన తమిళ చిత్రాలలో మూడవ స్థానంలో నిలిచింది. విష్ణు విశాల్, దర్శకుడు సెల్లా ఆయువు తాజాగా మరో చిత్రానికి కలిసి పనిచేయడానికి సిద్ధమయ్యారు. దీని గురించి విష్ణు విశాల్ వీడియోస్ సంస్థ మంగళవారం మీడియాకు అధికారికంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వేలైను వందుట్టా వెళ్‌లైక్కారన్, కట్ట కుస్తీ, ఎఫ్ఐఆర్ వంటి 10 విజయవంతమైన చిత్రాలను నిర్మించిన తమ సంస్థ నిర్మిస్తున్న 11వ చిత్రం ఇది అని తెలిపారు. ఇది కుటుంబ సపరివార సమేతంగా చూసి ఆనందించే పూర్తి వినోద భరిత కథా చిత్రంగా ఉంటుందన్నారు. ఇందులో ప్రముఖ తారాగణం, సాంకేతిక వర్గం పని చేయనున్నారని, ప్రస్తుతం చిత్ర ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు పేర్కొన్నారు.

## ఫిర్యాదుల వెల్లువ.. లక్షల ఫోర్డ్ కార్ల రీకాల్!




ప్రముఖ వాహనాల తయారీ సంస్థ ఫోర్డ్ కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 1.9 ఎక్స్‌ప్లోరర్ ఎస్‌యూవీలను రీకాల్‌కు పిలుపు నిచ్చింది. ప్రమాదాలకు కారణమవుతుందని యుఎస్ నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్ అధికారులు నిర్ధారించారు. ఫలితంగా 2011 నుండి 2019 వరకు ఉన్న ఎక్స్‌ప్లోరర్ ఎస్‌యూవీ మోడల్ కార్లలోని లోపాల్ని సరిచేసి కస్టమర్లకు అందించాలని ఆదేశించారు. 164 ఫోర్డ్ కార్ల యజమానులు కార్లలోని లోపాలపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత అమెరికన్ రెగ్యులేటర్లు గత జనవరిలో కార్లలోని సమస్యలపై విచారణ ప్రారంభించారు. కెనడియన్ రెగ్యులేటర్లు సైతం ఫోర్డ్ కార్లలోని సమస్యల గురించి ఆరా తీశారు. ఈ తరుణంలో ఫోర్డ్ రీకాల్ చేసేందుకు సిద్ధమైంది. రీకాల్ చేసిన ఎక్స్‌ప్లోరర్‌లలో కేవలం 5శాతం మంది మాత్రమే సమస్య బారిన పడ్డారని ఫోర్డ్ ఒక ప్రకటనలో తెలిపింది. విడిభాగాలు అందుబాటులో ఉన్నప్పుడు తనిఖీ కోసం డీలర్‌లను సంప్రదించమని యజమానులకు విజ్ఞప్తి చేసింది. 568 వినియోగదారుల ఫిర్యాదులు, 14,000 కంటే ఎక్కువ వారంటీ నివేదికలు విడిభాగాలు ఊడిపోతున్నాయని ఫిర్యాదులు వచ్చినట్లు కంపెనీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ సమస్య వల్ల ఉత్పన్నమైన ప్రమాదాల గురించి తమకు ఎలాంటి సమాచారం అందలేదని ఫోర్డ్ ఈ సందర్భంగా వెల్లడించింది.

## పేటీఎంకు జపనీస్ ఇన్వెస్టర్ బిగ్‌షాక్.. కొత్త స్టార్టప్స్‌కు గుడ్‌న్యూస్

పేటీఎంకు ప్రముఖ జపనీస్ ఇన్వెస్టర్ సాఫ్ట్‌బ్యాంక్ గట్టి షాక్ ఇచ్చింది. క్రమంగా తన షేర్ హెూల్డింగ్‌ను తగ్గించుకుంటూ వస్తూ.. మరో అడుగు ముందుకేసింది. అయితే అదే సమయంలో మరో రెండు స్టార్టప్‌లకు గుడ్ న్యూస్ చెప్పింది. ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల సాఫ్ట్‌బ్యాంక్ గత నెలలో పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌లో వాటాలు విక్రయించింది. భారతదేశంలో తన అతిపెద్ద లిస్టెడ్ ఇన్వెస్ట్‌మెంట్ నుంచి 2 శాతాన్ని తగ్గించుకుంది. దీంతో దాని వాటా దాదాపు 5.06 శాతానికి క్షీణించింది. గతేడాది ఈ ఫిన్‌టెక్ దిగ్గజంలో 7 శాతం షేర్ కలిగి ఉన్న సాఫ్ట్‌బ్యాంక్.. డిసెంబర్‌లో 0.55 శాతం, జనవరిలో 1.4 శాతాన్ని ఆఫ్‌లోడ్ చేసింది. 'డిసెంబర్ 19,2023 మరియు జనవరి 20,2024 మధ్య %వాఎఫ్% ఇండియా హెూల్డింగ్స్ (కేమాన్) లిమిటెడ్ భారీ షేర్ డిస్పోజల్స్ నిర్వహించింది. ఇందులో భాగంగా వన్97 కమ్యూనికేషన్స్‌లో మొత్తం 1 కోటీ 27 లక్షలకుపైగా షేర్లను ఆఫ్‌లోడ్ చేసింది. సెబీ టేకోవర్ రూల్స్‌లోని నిబంధనల ప్రకారం థ్రెషోల్డ్‌కు అనుగుణంగా ఈ ప్రక్రియ జరిగింది' అని జపనీస్ ఇన్వెస్టర్ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుత 2 శాతం వాటా విక్రయం విలువ దాదాపు 950 కోట్లుగా ఉంటుందని మార్కెట్ వర్గాల అంచనా. డిసెంబర్ 2023తో ముగిసిన మూడవ త్రైమాసికంలో దేశీయ రిటైల్ ఇన్వెస్టర్లు పేటీఎంలో తమ వాటాను 12.85 శాతానికి పెంచుకున్నారు. అంతకు ముందు త్రైమాసికం




నాటికి ఇది 8.28 శాతంగా ఉంది. జపనీస్ పెట్టుబడిదారుల వాటాను కొనుగోలు చేసే దేశీయ సంస్థల భాగం కూడా 4.06 శాతం నుంచి 6.06 శాతానికి పెరిగింది. గతేడాది నుంచి విడతల వారీగా పేటీఎంలో వాటాల విక్రయంతో పాటు ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్ జొమాటో నుంచి సాఫ్ట్‌బ్యాంక్ వెంచర్ క్యాపిటల్ ఫండ్, %వాఎఫ్% గ్రోత్ (సింగపూర్) నిష్క్రమించింది. వీటి ద్వారా సుమారు 1,125 కోట్లు పొందింది. స్విగ్గీ, ఫస్ట్ క్రై మరియు ఓలా ఎలక్ట్రిక్ వంటి ఇండియన్ స్టార్టప్లలో పెట్టుబడులు పెట్టనున్నట్లు %జువీజూా% హెడ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

## అమ్మకానికి అమెజాన్ పుట్టినిల్లు.. కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్న జనం!

జెఫ్‌బెజోస్ అమెజాన్ పుట్టినిల్లును అమ్మేందుకు సిద్ధమయ్యారు. 1994లో జెఫ్ బెజోస్, ఆయన మాజీ భార్య మెకంజీ స్కాట్‌లు కలిసి అమెరికాలోని సియోటెల్‌లో ఒకే అంతస్తులో మూడు పడకగదుల ఇంటిని అద్దెకు తీసుకున్నారు. అక్కడే అమెజాన్ సంస్థ పురుడు పోసుకుంది. ఆన్‌లైన్‌లో పుస్తకాలు అమ్మేలా ఓ వేదికగా ప్రారంభమై ఇప్పుడు 1.6 ట్రిలియన్ డాలర్ల విలువతో ప్రపంచంలో ఐదవ అత్యంత విలువైన సంస్థగా అవతరించింది. కాలిఫోర్నియాలోని సన్నీవేల్‌లో ఉన్న జాన్ వైన్‌రైట్ అనే ఆస్ట్రేలియన్ ఐటీ ఉద్యోగికి అమెజాన్ 'ఫ్లూయిడ్ కాన్సెప్ట్స్ అండ్ క్రియేటివ్ అనాలజీస్: కంప్యూటర్ మోడల్స్ ఆఫ్ ది ఫండమెంటల్ మెకానిజమ్స్ ఆఫ్ థాట్' అనే మొదటి పుస్తకాన్ని అమ్మింది. అనతికాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థల్లో ఒకటిగా నిలిచింది. దాని ప్రస్తుత మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను 1.6 ట్రిలియన్‌లని అంచనా ఇలా ఎన్నో మైలురాళ్లను తనఖాతాలో వేసుకున్న జెఫ్‌బెజోస్ అమెజాన్ పుట్టినిల్లును అమ్మేందుకు సిద్ధమయ్యారు.



1,540-చదరపు అడుగుల (143-చదరపు మీటర్ల) ఇంటి ప్రస్తుతం ధర 2.3 మిలియన్లగా ఉంది. ఇప్పుడు ఆ ఇంటిని అమ్మేందుకు జెఫ్‌బెజోస్ సిద్ధమవ్వగా.. దాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగులో దారులు ఎగబడుతున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.

## దేశంలో రోడ్డు ప్రమాదాలపై కేంద్రం కీలక నిర్ణయం!



రోడ్డు మరణాలు, ప్రమాదాల్ని తగ్గించేందకు కేంద్ర రక్షణ చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కేంద్రం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ చేసే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకుని రానుంది. జైన్ ఇంటర్నేషనల్ రోడ్ ఫెడరేషన్ సదస్సులో రోడ్ సెక్రటరీ అనురాగ్ జైన్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వచ్చే మూడు లేదా నాలుగు నెలల్లో దేశవ్యాప్తంగా గాయ పడిన రోడ్డు ప్రమాద బాధితులందరికీ నగదు రహిత వైద్య చికిత్సను ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారులపై ఉన్న అన్ని బ్లాక్‌స్పాట్‌లను తొలగించడం గురించి జైన్ మాట్లాడుతూ.. 'ఇప్పటి వరకు 4000 ప్రమాదాలకు గురయ్యే ఇంజినీరింగ్ లోపాలను సరిచేశామని అన్నారు. మిగిలిన 5,000 బ్లాక్‌స్పాట్‌లకు సంబంధించిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను రాబోయే మూడులోపు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు చెప్పారు. అన్ని డీపీఆర్‌లు మూడు నెలల్లో తయారవవుతాయని, మే2025 నాటికి అన్ని ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నందున అన్ని ప్రాజెక్టులను ఒకేసారి మంజూరు చేయాలని మేము భావిస్తున్నాము' అని ఆయన వెల్లడించారు.

## హెల్త్ ఇన్సూరెన్స్‌లో అవయవ దానానికి ఏ రైడర్స్ బెస్ట్




భారతదేశ అవయవ దానం రేటు ప్రపంచంలోనే అత్యల్పంగా ఉంది. 10 లక్షల మంది వ్యక్తులకు కేవలం 0.86 చొప్పునే ఉంది. 2023 నాటికి భారతదేశ అవయవ గ్రహీతల వెయిటింగ్ లిస్ట్.. 5 లక్షలకు మించి ఉంటుందని డేటా చెబుతోంది. వాస్తవానికి, ప్రతిరోజూ 20 మంది భారతీయులు మరణిస్తున్నారు. కానీ ప్రాణాలను రక్షించే.. సూట్ అయ్యే అవయవాలను మాత్రం కనుగొనలేకపోతున్నారు. ఈ మొత్తం ప్రక్రియ ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తుంది. సగటున, ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో, కిడ్నీ మార్పిడి చికిత్సకు మీకు దాదాపు రూ. 15 లక్షల మేర ఖర్చవుతుంది. గుండె మార్పిడికి మీకు రూ. 40 లక్షల వరకు ఖర్చవుతుంది. కాలేయ మార్పిడికి కూడా రూ. 25 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇందు కోసం బీమా పాలసీ తీసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇలాంటి ఖరీదైన చికిత్స సమయంలో బీమా పాలసీ అండగా నిలుస్తుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**